fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

16-8-2025
శనివారం సంపుటి: 31
సంచిక: 196 పేజీలు:
10+4 వెల: 6.50







శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటనుంచి ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# 'సుదర్శనం' శత్రు దుర్భేద్యం

## బహుళ అంచెలతో దేశ రక్షణ కవచం

## ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్, అమెరికా గోల్డెన్ డోమ్ కంటే ఇది అధునాతనం

## 100 గంటల పాటు పాక్‌ను వణికించిన 'సూపర్ చక్రం'

### స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** ఇతర అభివృద్ధిచెందిన దేశాల తరహాలోనే దేశ రక్షణ కవచంగా సుదర్శన్‌చక్ర బహుళ అంచెల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట బురుజునుంచి మాట్లాడిన మోడీ అత్యాధునిక సమీకృత నిఘా వ్యవస్థ, సైబర్ రక్షణ, భౌతిక దాడులనుంచి ఈ రక్షణ వ్యవస్థ పరిరక్షిస్తుందని పేర్కొన్నారు. మన పౌరుల భద్రతతోపాటు, మన మౌలికవనరుల పరిరక్షణ, శతృదాడులను చాకచక్యంగా ఎదుర్కొనడం వంటివి ఈ రక్షణ వ్యవస్థ మూలశక్తులని అన్నారు. ఉగ్రదాడులుసైతం ఎదుర్కొనే శతృదుర్భేధ్యంగా ఈసుదర్శన చక్ర వ్యవస్థ ఉంటుందన్నారు. ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్, అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ >>2

## దేశ యువతకోసం లక్ష కోట్లతో ప్రణాళిక

2లో



శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు

సూపర్‌సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం
ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి, అభివృద్ధికి అడ్డులేదు
2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి
స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో సీఎం చంద్రబాబు

# బనకచర్లకు కట్టుబడి ఉన్నాం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమిప్రభుత్వంలోసంక్షేమానికి సాటి లేకపోవటంతో పాటు, అభివృద్ధికి అడ్డు, సుపరిపాలనకు పోటీ కూడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది ఆల్ టైం రికార్డ్ అని అభివర్ణించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ స్వా తంత్ర్య దినోత్సవ వేదిక నుంచి చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు. తన ఉద్వేగ >>2

# ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ ఓ పటిష్ట పునాది

## హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సిజె



**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఉదయం జరిగిన ఈవేడుకలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చేందుకు ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావులకు శిరస్సు వంచి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరాజ్యం, స్వపరిపాలన భారతీయుల జన్మహక్కు అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య సాధనకై ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వలస వాదుల పాన నుండి భారత దేశాన్నికి విముక్తి కలిగించారన్నారు. నేడు అటువంటి మహానుభావుల అందరినీ స్మరించుకుంటూ శిరస్సు వంచి ప్రణామాలు చేయాల్సిన శుభదినం అన్నారు. ఆ మహానుభావులు దేశానికి చెందిన సేవలను ప్రశంసిస్తూ వారి అడుగుజాడల్లో రాష్ట్ర ప్రజలు అందరూ నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వారి దేశభక్తి, జాతీయవాదం ప్రస్తుత మరియు రానున్న తరాలవారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. దేశ సమైఖ్యతను, సమగ్రతను కాపాడేందుకు సరిహద్దుల్లో నిరంతరం పాటుపడుతున్న సాయుధ ధళాల సేవలకు మనం అందరం ఎల్లవేళలా కృతజ్ఞులై ఉండాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ ఒక పట్టిష్టమైన పిల్లరు అని, సమాజంలో ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలు, పోటీలు, అంతర్రాష్ట్ర హక్కుల వివాదాలు వంటి సంక్లిష్ట అంశాలను న్యాయవ్యవస్థ ఎంతో సమర్థవంతంగా పరిష్కరిస్తోందన్నారు. దీంతో న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం విపరీతంగా పెరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా దేశ ప్రజలందరికీ సమాన న్యాయం, సమానత్వం , స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందజేయాలనే లక్ష్యంలో భాగంగా న్యాయ వ్యవస్థ ఎంతగానో కృషి చేస్తున్నది అన్నారు. ఈ శుభ సందర్భంగా బలమైన, ఐక్యమైన, ప్రగతిశీల భారతదేశ నిర్మాణానికి మనమంతా అంకితమై ఉన్నామనే సంకల్పాన్ని పునరుద్ఘాటించు కోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. >>2

# అన్నగా ఇచ్చే వరం 'ఉచిత బస్సు'


## 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు, మహిళలకు ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం

## 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా కొత్త పథకం అమలు, పాల్గొన్న డి.సిఎం పవన్, మంత్రి లోకేష్ ప్రభృతులు

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు మహర్దశ కల్పించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం మరో పథకానికి అంకుర్పాణ చేసారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి పథకం' శ్రావణ శుక్రవారం అందుబాటులోకి వచ్చింది.దీంతో రాష్ట్రంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మానవవనరులశాఖా మంత్రి నారా లోకేష్ పాతి నిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గుహల వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు పాల్గొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని సీఎం ప్రారంభించారు.ఈ బస్సులో సీఎం చంద్రబాబు,డీసీఎం పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్‌లు టిక్కెట్లు కొనుక్కొని ప్రయాణించారు. మొదట టిక్కెట్లు పవన్ కల్యాణ్ కండెక్టరు డబ్బు చెల్లించారు.అయితే ఆ డబ్బు వెనక్కు ఇచ్చేయమని చెప్పి,లోకేష్ తాను ఫేయిర్ చెల్లించారు.అనంతరం మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్‌లు కండెక్టర్ ఇచ్చారు.వారితో కలిసి విజయవాడ పండిట్ నెహ్రూ ఆర్టీసీ బస్‌స్టేషన్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లు బస్సులో ప్రయాణించారు. ఉచిత



శుక్రవారం ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి ఓ మహిళకు తొలి టిక్కెట్ ఇస్తున్న సిఎం చంద్రబాబు




బస్సు ప్రయాణం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు.

**ఉండవల్లి నుంచి విజయవాడ వరకు:** అడుగడుగునా మంగళ హారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. డీజే, తీన్ మార్ నృత్యాలతో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపి కార్యకర్తలు పక్కా జాతర చేశారు. ఉండవల్లి గుహలు, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలెస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి మీదుగా సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సు ప్రయాణం సాగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ బస్సు ప్రయాణ మార్గంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. బస్సు ప్రయాణించే ప్రయాణించే మార్గంలో మూడు పార్టీల జెండాలతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ప్రతీ >>2



# ట్రంప్-పుతిన్ చరిత్రాత్మక భేటీ

## ఉక్రయిన్‌పై రష్యా దండయాత్రకు స్వస్తి పలికేయత్నం

## శాంతి ఒప్పందం దిశగా చర్చలు

**అలాస్కా, ఆగస్టు 15:** మూడేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలిపివేసి శాంతిని నెలకొల్పేందుకు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేస్తున్న కసరత్తులు షురూ అయ్యాయి. అలాస్కాలోని మారుమూల యాంకరేజి పట్టణంలో ఈ చర్చలు జరుగుతున్నాయి. అటునుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తన ప్రతినిధిబృందంతో చేరుకోగా ఇటునుంచి ట్రంప్‌తోపాటు పలువురు మంత్రులు సిఐఎ డైరెక్టర్ జనరల్ తదితరులు అలాస్కాకు చేరుకున్నారు.యుద్ధవిరమణ, శాంతినెలకొల్ప డం ఏకైక లక్ష్యంగా జరిగే ఈచర్చలపై ఇపుడు ప్రపంచదేశాలు ఎంతో ఆసక్తితో ఉన్నాయి. జాయింట్‌బేస్ ఆండ్రూస్‌నుంచి అలాస్కాకు బయలు దేరిన ట్రంప్ చర్చలపై తనకు >>2

## మోడీ, చంద్రబాబు బాటలో

# రాష్ట్రం ముమ్ముందుకు..

## వచ్చే నాలుగేళ్లలో రాష్ట్రప్రగతిని మరింత పరుగులు పెట్టిస్తాం

### కాకినాడ వేడుకల్లో డి.సిఎం పవన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 15 ప్రభాతవార్త:** కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధి గా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. జిల్లా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ పరేడ్ ను తిలకించారు. వివిధశాఖల శకట ప్రదర్శన,చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, విన్యాసాలు చూశారు.సూపర్ సిక్స్ పథకాలు నిరాటంకంగా అమలుకావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బలంగా ఉండాలి.అందుకు సుస్థిరతతో కూడిన పాలన అవసరం. కూటమి ప్రభుత్వానికి శాంతి భద్రతల నిర్వహణ మీద,దేశ సుస్థిరత మీద సమగ్ర అవగాహన ఉంది. దేశం లోపల అంతర్గత సుస్థిరతను దెబ్బతీసేవారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. ఈ విషయంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఉన్న చీకటి రోజులను స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఎదుర్కొన్నామన్నారు. విభజించు, పాలించు అన్న బ్రిటీష్‌రూల్‌ని వారు అమలు చేస్తే కూటమి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో యునైటెడ్ రూల్ అమలు చేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి-సంక్షేమాలను రెండుకళ్లుగా ముందుకు తీసుకువెళ్తోందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ఆయన సతీమణి >>2

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'



## సిఎం, డి.సిఎం, ప్రజాప్రతినిధులు హాజరు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్ భవన్‌లో "ఎట్ హోం" కార్యక్రమం ఆహ్లాదక రంగా జరిగింది. రాజ్‌భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికగా సాయంత్రం ఈ కార్యక్రమం కొనసాగింది. ఆహ్వానితులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి >>2

# మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మోడీ

## గాంధీజీ మనకిచ్చిన ఆయుధం అహింస

## డబుల్ ఇంజన్ సర్కారుతో విజయవంతంగా తొలిఅడుగు

### స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నారా లోకేష్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 15:** నేడు మహాత్మా గాంధీ చెప్పిన ఒక్క గొప్ప విషయం నాకు గుర్తుకు వస్తోందని, ప్రపంచంలో ఏ మార్పురావాలని కోరుకుంటున్నావో ఆ మార్పు నీ నుండే మొదలవ్వాలని గాంధీజీ చెప్పారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలు కావాలని లోకేష్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నా శుభాకాంక్షలు. దేశమంతా కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. జెండా పండుగ నాకు ఒక ఎమోషన్. ఇండిపెండెన్స్ డే అనగానే నాకు నా స్కూల్ డేస్ గుర్తొస్తాయి. ఫ్రెండ్స్ అంతా కలిసి స్కూల్ ను డెకరేట్ చేసే వాళ్ళం. స్కూల్ లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి తెలుసుకునే వాళ్ళం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బమ్స్ వచ్చేవి. ఆ మూమెంట్ ఈ రోజు మళ్ళీ నాకు గుర్తొచ్చింది. ప్రపంచంలో ఒకే ఒక్క పవర్ ఫుల్ వెపన్ ఉంది. ఆ వెపన్ పేరే అహింస. ఆ వెపన్ మనకు ఇచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ తాత. అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యా గ్రహం అనే సిద్ధాంతాలతో స్వాత్రంత్ర్యం సాధించారు.తెలుగునేలది ప్రత్యేక చరిత్ర >>2



శుక్రవారం విజయవాడలో స్త్రీశక్తి పథకం బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు,చిత్రంలో డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ తదితరులు

# అన్నగా ఇచ్చే వరం 'ఉచిత బస్సు'

>> సెంటర్‌లో థాంక్యూ సీఎం సర్ అంటూ మహిళల నినాదాలతో మంగళగిరి నియోజక వర్గం మార్మోగింది. మహిళలు తాడేపల్లి ప్యాలెస్ వద్దకు పెద్దఎ త్తున చేరుకుని చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేశ్‌లు ప్రయా ణించే బస్సుకు ఘన స్వాగతంపలికారు. తాడేపల్లి జగన్ నివాసం సమీపంలో చంద్రబాబు, నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.
ఇక విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు నిర్దేశించిన నూతన బస్సులను డీసీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేశ్‌తో కలిసి సీఎం ప్రారం భించారు. ఈ బస్సులకు ఆయన జెండా ఊపి ప్రయాణానికి ముందుకుపంపించారు. గతప్రభుత్వ హయాంలో ఇంటా,బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింద న్నారు. మీ సత్యాగ్రహంతో ఆ ప్రభుత్వం కొట్టుకుని పోయిందన్నారు. తమ ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్,సూపర్ హిట్ అయిం దన్నారు. తమ కీలక వాగ్దానాల్లో మహిళ ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.
**ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను గౌరవించండి:** ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను మనం గౌరవించాలని, ఏంచేసినా వెనక్కి లాగేందుకు చాలామంది చూస్తున్నారని విమర్శించారు. అమరావతిని ఎడారి అన్నారుని, శ్మశానం అన్నారని మండిపడ్డారు. అమరావతిని గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం చంద్రబాబు, త్వరలోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందన్న సీఎం, ప్రభుత్వ కార్యక్రమాలకు పూర్తిగా సహకరించిన బాధ్యత మీదేనని అన్నారు. పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ఓటేశానని ఒకరు కాగితం రాశారని, పులివెందుల ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామన్న తృప్తి ఉందన్న సీఎం, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అన్ని సేవలూ అందు బాటులోకి వచ్చాయని తెలిపారు.
**8,458 బస్సుల్లో ఈ పథకం అమలు: డీసీఎం పవన్ కల్యాణ్:** ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ మాట్లాడుతూ తమది ఇచ్చిన మాట మీద నిలిచే ప్రభుత్వమన్నారు. 8,458 బస్సుల్లో ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏటా రూ.2,000 కోట్లు ప్రభుత్వం భరించనుందన్నారు. ఎన్నికలహామీని నిలబెట్టుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తమ కీలక ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని మహిలలకు మంచిచేయాలనే లక్ష్యంతో తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.

# మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మోడీ

>>ఉంది. బ్రిటిష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. 'మాకొద్దీ తెల్లదొరతనం" అని నినదించారు గరిమెళ్ల సత్యనారాయణ అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు లాంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర్యం సమరయోధులు మన తెలుగు నేలపైనే పుట్టారు. మన సమరయోధుల ఘనకీర్తి దేశానికి తెలిసేలా చేద్దాం. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం పనిచేద్దాం. గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడు గురు ప్రాణ త్యాగం చేసారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు,ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియం ను ఏర్పాటు చేయబోతున్నాం. స్వాతంత్రోద్యమంలో చెరగని ముస్వతంత్ర పోరాటంలో గుంటూరు నేలది చెరగని ముద్ర. మన జిల్లాకు చెందిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కన్నెగంటి హనుమంతు, పర్వతనేని వీరయ్య చౌదరి, తమనంపల్లి అమృతరావు వంటి ఎంతోమంది దేశభక్తులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. వారందరి సేవలను మనం గుర్తు చేసుకోవాలి. కులం,మతం, ప్రాంతం కంటే దేశం గొప్పది. అందరిలోనూ దేశ భక్తి ఉండాలి. దేశం కోసం కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటి అవ్వాలి. ఈ సందర్భంగా పెహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుకోవాలి. పాకిస్థాన్ ఉగ్రవాదులు పెహల్గామ్ లో దాడులు చేసి 26 మంది అమాయకుల్ని చంపేసారు. గత ప్రభుత్వాల మాదిరి మనం కన్నీరు పెట్టుకొని ఇతర దేశాల సహాయం కోసం వెళ్ళలేదు. మన దేశ పవర్‌ఫుల్ మిస్సైల్ మన ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కి సరైన శిక్ష వేసారు. ఆపరేషన్ సిందూర్ తో మన పవర్ ఏంటో ప్రపంచానికి తెలియజేసారు. ఆపరేషన్ సిందూర్ జరిగేప్పుడు కొంతమంది సైనికులను కూడా మనం కోల్పోయాం. అందులో మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌ను కూడా కోల్పోయాం. మురళీ నాయక్ తల్లితండ్రిని నేను కలిసాను. వారికి ఒక్కడే కొడుకు. మురళి నాయక్ సైన్యంలోకి వెళ్లడం వారికి ఇష్టం లేదు. మురళి నాయక్‌ను ఆర్మీకి వెళ్లొద్దు, నీకు ఏమైనా అయితే మేము తట్టుకోలేం అన్నారు. అప్పుడు మురళి నాయక్ ఒక్కటే చెప్పాడు. నేను యుద్ధంలో చనిపోతే దేశం మొత్తం మీ కోసం నిలబడుతుంది అని మురళి నాయక్ లాంటి సైనికులు బోర్డర్ లో పోరాడుతున్నారు కాబట్టే మనం ఇక్కడ స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. 5ఏళ్ల అరాచకపాలనలో 30ఏళ్లు వెనక్కి2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్ల లో 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్స్ లేకుండా పోయింది. 2024 లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్ల లో ఎన్డీయే ను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, డిఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నజీరుద్దీన్, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లకు కట్టుబడి ఉన్నాం

>> భరిత ప్రసంగంలో సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పుడు అమలు చేసిన సామాజిక భద్రత ఫించన్లు మొదలుకుని శుక్రవారం ప్రారంభించిన స్త్రీ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వరకు ప్రతి అంశాన్ని వివరించారు. ఫించన్లు, తల్లికి వందనం, దీపం2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో పాటు తాను చేసిన తొలి సంతకాల అమలును ముఖ్యమంత్రి వివరించారు. అలాగే ఏపీ బ్రాండ్ గురించి పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివ రించారు. దీంతో పాటు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు అందించిన సేవ లను ఆయా రంగాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివ రించారు. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోందని తెల్చిచెప్పారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించామన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు. 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు, ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన 8దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయన్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడటంతో కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగిందని వివరించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీఏ నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చి నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని సీఎం తెలిపారు. పేదల సేవల్లో కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు తల్లికి వందనం పథకాన్ని రూ. 10వేల కోట్లతో అమలు చేస్తున్నామని ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. 47లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు మేర ఈ పథకం ద్వారా అందించామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ, ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరకు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని చెప్పారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చి, 204 అన్నా క్యాంటిన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపుతున్నామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచి ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించామని చెప్పారు. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించామని చంద్రబాబు వెల్లడించారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తూ, మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించామన్నారు. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చామని స్పష్టం చేశారు. అడవితల్లి బాటల్లో కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టిన మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఇమామ్‌లకు 10,000, మోజన్లకు 5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు.
ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని వివరించారు. మన మిత్ర ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకొచ్చి 700 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు.
రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లిస్తూ, సముద్రంలోకి వృధాగాపోయే నీటినే వినియోగిస్తామని వివరించారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. బనకచర్ల విషయంలో ప్రభుత్వ విధానాన్ని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద వచ్చినప్పుడు కిందకు వదిలేస్తున్న వాళ్లు. అదే వరద నీటిని వాడుకుంటే అభ్యంతరం చెప్పడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల విషయంలో చేస్తున్న వాదనల నేపథ్యంలో ఏపీ వాదనను రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా మరోసారి స్పష్టం చేయడం ఆసక్తి పరిణామంగా నిలిచింది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చంద్రబాబు పంద్రాగస్టు ప్రసంగంలో వెల్లడించారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సీఎం సతీమణి నారా భువనేశ్వరి గ్యాలరీ ఉండి. వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు వేడుకల్లో సీఎం చంద్రబాబును అనుసరించి ఉన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొత్తం 25 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందచేశారు.

## రాష్ట్రం ముున్ముందుకు..

>> అన్నా లెజినోవా కొణిదెల అతిథుల గ్యాలరీ నుంచి ఈ వేడుకలను ఆసక్తిగా తిలకిం చారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ఉత్తమ సేవా పతకాలు అందజేశారు. గడచిన ఏడాది కాలం లో నా పిఠాపురం నియోజకవర్గంలో రూ.308 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అభివృద్ధి పనులు గురించి వివరించారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వచ్చే నాలుగేళ్లలో మరింత ప్రగతి పదంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.
ఈ వేడుకల్లో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓ పటిష్ట పునాది

>> భారతదేశం తన సాంస్క ృతిక వారసత్వం, ఆదునిక ప్రపంచ దృక్కోణం, దృఢమైన ప్రజాస్వామ్య స్తంభాల బలం ఆధారంగా, ప్రపంచ శక్తిగా అవతరించి, తన అభివృద్ధి మార్గాన్ని స్వయంగా సృష్టించుకుంటూ ముందుకు సాగుతోంది అనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారుఈ వేడుకల్లో భాగంగా అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి మరియు హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పిస్తూ, రాజ్యాంగం ప్రకారం పౌరులందరి హక్కులను పరిరక్షించడంలో మరియు వారికి సమన్యాయాన్ని అందించడంలో న్యాయ వ్యవస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఈ వేడుకల్లో పలువురు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, ఏపీ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### దేశ యువత కోసం
## లక్ష కోట్లతో ప్రణాళిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో యువతకోసం రూ.లక్ష కోట్లతో కొత్తప్రణాళిక రూపొందించామని ప్రధాని మోడీ వెల్లడించారు. వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనకింద ఈ పథకం అమలుచేస్తామన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని ప్రైవేటు కంపెనీల్లో కొత్తగాచేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15 వేలు ఇస్తామన్నారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదని, సమున్నతంగా నిలబడటం అన్నారు. ఎగుమతిదిగు మతులు, ఆదాయ వ్యయాలేకాదని, మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చెప్పిందన్నారు. భారత్ తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్‌మోడ్‌లో ఉందని, టెక్నాలజీకోసమో, సాయంకోసమే భారత్ అర్థించడంలేదని, సెమికండక్టర్లుసహా అనేక విషయాల్లో సొంతకాళ్లపై నిలుస్తాం దన్నారు. 50-60 ఏళ్లక్రితమే వీటి తయారీ ఆలోచన ఉందని, త్వరలో మేడిన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తుతాయని మోడీ వివ రించారు. అన్ని రంగాల్లోను సంస్కరణలు తెస్తున్నామని, జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి నవరణచేసామని, దీపావళిలోపు కొత్త సంస్కరణలు వస్తాయన్నారు.

## నీట్ ర్యాంక్ సాధించిన దివ్యాంగ విద్యార్థికి లోకేష్ సాయం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇంటర్ మార్కుల మెమో విషయంలో తలెత్తిన ఇబ్బందులపై తక్షణమే స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు నీట్ ర్యాంకర్‌కు అండగా నిలిచారు. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్‌లో ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్ ఎంచుకోకుండా మినహాయింపు ఉంది. వైద్య విద్యాకోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీ యస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో దివ్యాంగ కేటగిరీలో 1174వ ర్యాంక్ సాధించిన హరిహర బ్రహ్మారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించే అవకాశం ఉంది. ఈనెల 19న కౌన్సిలింగ్ కు హాజరుకావాల్సి ఉంది. అయితే నీట్ నిబంధనల ప్రకారం ఇంటర్‌లో తప్పనిసరిగా ఇంగ్లీష్‌ను ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్‌గా ఎంచుకోవాలి. ఇంటర్ మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద (ఎగ్జెంప్టెడ్) అని ఉండటంతో మెడికల్ సీటు కోల్పోతామని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ మంత్రి లోకేష్‌ను ఆశ్రయించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి గతంలో ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీస మార్కులు 35 కలుపుతూ జారీ చేసిన ప్రత్యేక జీవోద్వారానే బైపీసీ విద్యార్థికి కూడా మార్కుల మెమోలో కూడా కనీస మార్కులు కలిపి సమస్యను పరిష్కరించారు.



శుక్రవారం ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొని ముచ్చటించుకొంటున్న సిఎం, డిసిఎం సతీమణులు

# 'సుదర్శనం' శత్రు దుర్భేద్యం

>> డోమ్ వ్యవస్థలకంటే అధునాతన వ్యవస్థలతో సుదర్శన్‌చక్ర వ్యవస్థ ఉండగదలని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పటికే సమీకృత ఎయిర్‌కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఎసిసిఎస్) పనిచేస్తోందని, అందువల్లనే 100 గంటలపాటు ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్ క్షిపణులు మనల్ని ఏమీచేయలేకపోయా యయన్నారు. అయితే సుదర్శన్‌చక్ర మిషన్ ఒక హిందూ సైద్ధాంతిక వ్యవస్థల ప్రకారం ఏర్పాటయింది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు జయద్రుడిని వధించేం దుకు వీలుగా సూర్యునిపైకి సుదర్శన చక్రాన్ని రక్షణ వలయంగా శ్రీకృష్ణుడు ప్రయోగించారని, ఇపుడు అదే తరహా రక్షణ వ్యవస్థలో మన రక్షణ వ్యవస్థకు సుదర్శన చక్ర నిలుస్తుందన్నారు. అందుకే ఈ మిషన్‌కు 'సుదర్శన్ చక్ర' అని పేరుపెట్టామన్నారు. 2035నాటికి మనం ఈ సుదర్శన చక్ర వ్యవస్థను మరింత విస్తరించి శక్తివంతంచేసి మరింత ఆధునీకకరణచేసే రక్షణ చట్రంగా మారుస్తామన్నారు. ఈ మొత్తం వ్యవస్థ భారత్‌లోనే తయారీ అనంతరం రూప కల్పన, ఏర్పాటు ఉంటుందని, ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా సుదర్శన్‌చక్ర నిలుస్తుందన్నారు. ఈ వ్యవస్థతో ప్రతిపౌరుడు కూడా పూర్తిభద్రతతో ఉంటాడన్న భరోసా ఇచ్చారు. ఒక రక్షణ కవచంగానే కాకుండా శతృదాడులను శక్తివంతంగా అడ్డుకుంటుందన్నారు. సైబర్ ముప్పునుకూడా అరికడుతుంది. హ్యాకింగ్; పిషింగ్ వంటివి ఇక ఎంతమాత్రం వీలుకాదు. రక్షణరంగ పరిశోధన ఏజెన్సీలు, మిలి టరీ, ప్రైవేటు రంగ సృజనాత్మక పరిశోధనలతో కూడుకుని ఈ వ్యవస్థ ఉందని మోడీ చెప్పారు. పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 గంటలపాటు పాకిస్తాన్ మన మిలిటరీబేస్‌లను ధ్వంసచేయాలని చూసిందని, భారత్ యుద్ధవిమానాలను కూల్చాలని చూసిం దని, భారత పట్టణాలు,నగరాలను ధ్వంసంచేసే కుట్రలుచేస్తే భారత్ ప్రస్తుతం ఉన్న గగనతల రక్షణ వ్యవస్థతో నిర్వీర్యంచేసిందన్నారు. ఇపుడు వస్తున్న సుదర్శన చక్ర వ్యవస్థవల్ల మన విద్యుత్‌గ్రిడ్‌లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, ఆహార జలవనరుల సరఫరా, మెడికల్‌కేర్, రక్షణ వ్యవస్థలు వంటివాటికి పూర్తి రక్షణ లభిస్తుందన్నారు. ఆపరేషన్‌సిందూర్‌లో ఐఎసిసిఎస్ కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ కుట్రలను నిర్వీర్యంచేసిందని ప్రధానిమోడీ చెప్పారు. ఆర్మీలోని గగనతల రక్షణ వ్యవస్థలను జోడించడం, ఎయిర్‌పోర్స్, నేవీని ఒకే వ్యవస్థగొడుగులోకి తీసుకువచ్చింది. ట్రాకింగ్, నిర్మూలించడం ఇపుడు తేలిక అయింది. రాడార్లు, నిఘా వ్యవస్థలైన అవాక్స్, యుద్ధవిమానాలను సైతం ట్రాక్‌చేసే సత్తా ఈ ఐఎసిసిఎస్‌కు ఉంది. ముప్పు తీవ్రతను బట్టి ఆర్మీ, ఇతర వ్యవస్థలన్నింటినీ అప్పటికిప్పుడు సిద్ధంచేయగల సత్తా ప్రస్తుత ఐఎసిసిఎస్‌కు ఉందన్నారు. మన సుదర్శనచక్ర తరహాలోనే అమెరికా గోల్డెన్‌డోమ్ ఏర్పాటు చేస్తోంది. గగనతల క్షిపణి రక్షణవ్యవస్థను రూపొందిస్తుంది. అమెరికాతోపాటు కెనడాకూడా ఇదే డోమ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నది. అమెరికా 175 బిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని చెపుతున్నారు. ఇప్పటికే ఇలాంటి వ్యవస్థలు రష్యా,చైనాలకు ఉంది. హెచ్ఆర్9 దీర్ఘకాలిక ఊరితలంనుంచి గాలిలోనికి, యాంటి బాలిస్టిక్ క్యాపబల్ సిస్టమ్‌లు పాక్, మొరాకో, ఈజిప్టు, తుర్క్‌మెనిస్తాన్; ఉజ్బెకి స్తాన్‌లకు విక్రయించింది. అయితే వీటన్నింటికంటే మరింత శక్తివంతంగా భారత్ సుదర్శన్ చక్ర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నట్లు ప్రధానిమోడీ అన్నారు.

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

>> సమీరా నజీర్ తేనీటి విందు ఇచ్చారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయన సతీమణి అన్నా లెజినివాసహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ దంపతులు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు గద్దె రామోహన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఇతర సీనియర్ అధికారులు, పద్మ పురస్కార గ్రహీతలు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ జీ. లక్ష్మీశ, ఇతర క్రీడాకారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, కళాకారులు, ఇతర ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు. ఆహుతులందరిని గవర్నర్ స్వయంగా ఒక్కొక్కరి దగ్గరకు వెళ్ళి గవర్నర్ పలుకరించారు. ఈ కార్యక్రమం జాతీయగీతం నేపథ్య సంగీతంగా ఆరంభమైంది.

# ట్రంప్-పుతిన్ చరిత్రాత్మక భేటీ

>> ఎంతో నమ్మకం ఉందని ఇదే ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు జరుపుతున్న కీలక చర్చలని పేర్కొన్నారు. చర్చలు సజావుగా సాగకుంటే ఒక్కనిమిషానికే వెనక్కి వచ్చేస్తామని, అలాకాని పక్షంలో 20 గంటలపాటు అయిన చర్చలు కొనసాగుతాయన్నారు. ఆయనతోపాటు ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, వాణిజ్యమంత్రి హోవర్డ్ లుత్నిక్, సిఐఎ డైరెక్టర్ జాన్ ర్యాట్‌క్లిఫ్ తదితరులున్నారు. నిపుణుల అంచనాలప్రకారం కనీసం ఆరేడు గంటలపాటు సాగుతాయని రష్యా క్రెమ్లిన్‌ప్రతినిధి తెలిపారు. సమావేశం సామరస్యంగానే కొనసాగుతుందని భావిస్తున్నట్లు క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ అన్నారు. పుతిన్; ట్రంప్ ముఖాముఖి చర్చలు ఏడేళ్లలో మొదటిసారి జరుగుతున్నాయి. అంతకుముందుఐదుగురు అమెరికా అధ్యక్షులతో భేటీ అయిన అనుభవం పుతిన్‌కు ఉంది. ట్రంప్ లక్ష్యం ముందు ఉక్రెయిన్‌పై దాడులు వెంటనే నిలిపివేయాలని భావిస్తున్నారు. అనంతరం రష్యా ప్రతిపాదనలు, డిమాండ్లు, ఉక్రెయిన్‌వైపు నుంచి వచ్చే డిమాండ్లు, ప్రతిపాదనలపై చర్చలుకొనసాగుతాయని చెపుతున్నారు. యుద్ధవిరమణకు ఇదే సరైన అదను అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటనపైనే ఎంతో ఆసక్తిగా ఉన్నామని అధ్యక్షుడు వోలో దిమిర్‌జెలెన్స్కీ అన్నారు. ముఖాముఖి చర్చల్లో యుద్ధవిరమణపైనే కీలకంగా ఉంటుంది. అలాస్కాలోని మారుమూల యాంకరేజి పట్టణంలో జరుగుతున్నాయి. యుద్ధం ప్రారంభించిన తర్వాత మొదటిసారి పుతిన్ పాశ్చాత్యదేశ పర్యటనకు వస్తున్నారు. పుతిన్ అంగీకరించని పక్షంలో పరిస్థితులు వెనువెంటనే మారిపోతాయని మరిన్ని ఆంక్షలు ఉంటాయని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అలాగే పుతిన్ అంగీకరించకపోతే భారత్‌పై మరిన్ని సుంకాలు వేస్తామని ఆర్థికమంత్రి బెస్సెంట్‌కూడా హెచ్చరించిన సంగతి తెలిసిందే. అలాగే జెలెన్స్కీ కూడా రష్యా ఆక్రమించిన ప్రాదేశిక ప్రాంతాన్ని అప్పగించేందుకు జెలెన్స్కీ కూడా అంగీకరించడంలేదు. ఈతరుణంలో ఇపుడు ఫేస్‌టుఫేస్ జరిగే చర్చలపైనే ప్రపంచమంతా ఆసక్తితో ఎదురుచూస్తోంది.

## ప్రకాశం బ్యారేజ్ వద్దన తగ్గుతున్న వరద

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆనకట్టకు 5,39,473 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.

## వారం - వర్జ్యం

16-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
అష్టమి రా.9.35
భరణి ఉ.6.05, కృత్తిక తె.4.38
వర్జ్యం : మ.12.14-మ.3.14
దు.తె.5.52-7.31
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. పెద్దల సలహాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** సెంటిమెంటు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. వస్తు కొనుగోలు చేస్తారు.

**సింహం:** ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు అనుకూలంగా వుంటుంది.

**కన్య:** ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది. నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు.

**తుల :** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. రెండు మూడు విధాలుగా ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం.

**మీనం:** ఎన్ని సమస్యలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగి అనుకున్న కార్యాన్ని విజయవంతంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నెల్లూరులో 492 ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం



**బస్సుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు**

**ఉచిత బస్సులు ప్రారంభించిన మంత్రి నారాయణ**

**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త-విద్య :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగున ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షధ్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్ లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించిన 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు సంక్షేమం అందించే ప్రక్రియలో వెనుకాడేది లేదన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రివర్యులు లోకేష్ నాయకత్వంలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకోసమే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డుల మార్గదర్శకాల్లో మార్పులు

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుల మార్గదర్శకాలను ఉన్నత విద్యాశాఖ సవరించింది. కొత్తగా నామినేట్ చేసే విధానాన్ని తీసుకొచ్చింది. ముగ్గురు రెగ్యులర్ అధ్యాపకులు ఎవరి పేరునైనా ఈ అవార్డుకు ప్రతిపాదించేందుకు అవకాశం కల్పించింది. మొత్తం వెయ్యి మార్కులకు ప్రతిభను లెక్కించి ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఇందులో 800 మార్కులు భోధన,ఇతర కార్యక్రమాలకు, 200 మార్కులు ఇంటర్వ్యూలు ఉంటాయి. విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఉన్నత విద్యామండలి చైర్మన్ ఈ అవార్డుల కమిఈకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. జెఎన్‌టీయూ(అనంతపురం),ఆదికవి నన్నయ వీసీలు సభ్యులుగా ఉంటారు. కళాశాల అధ్యాపకుల కమిటీలో కళాశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జేడీ తదితరులు ఉంటారు.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభం

### బస్సులో ప్రయాణించిన మంత్రి 'కొండపల్లి'

**గజపతినగరం (విజయనగరం జిల్లా), ఆగస్టు 1 ప్రభాతవార్త :** 'కూటమి ప్రభుత్వ తమ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా శుక్రవారం 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. విజయనగరం నుంచి ఉచిత బస్సులో మహిళ ప్రయాణికులతో పాటు ప్రయాణం చేసి సాయంత్రం గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేరుకున్నారు. మహిళలు కాంప్లెక్స్ ఆవరణంలో పెద్ద ఎత్తున ఫ్లే కార్డ్స్‌తో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మహిళలు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ఒక్కొక్క హామీను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చు తగ్గి, రోజువారీ జీవనంలో ఎంతో మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు నిర్భయంగా, ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చన్నారు.ఇది మహిళల ఆర్థిక భారం తగ్గించడమే కాక, వారి స్వావలంబనకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ మంత్రి, జనసేన పిఏసి సభ్యులు పడాల అరుణ, బిజెపి జాతీయ సభ్యుల రెడ్డి పావని,పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, జి.గోవింద, వైకుంఠం ప్రదీప్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక మానవీయ విలువలు పెంపొందించాలి

**- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక మానవీయ విలువను పెంపొందించాల్సిన బాధ్యత ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంపై ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. అందుకనుగుణంగా టిటిడి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి విలువలతో వ్యవస్థను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో శుక్రవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి స్ఫూర్తితో విలువలతో కూడిన వ్యవస్థలో భక్తులందరికీ నిస్వార్థంగా సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో టిటిడి ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టిందని, భక్తుల కోసం నిరంతరాయంగా కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే పనిచేస్తూ భక్తుల నుండి మన్ననలు చూరగొనాలని ఆయన సూచించారు. అంతకుముందు అదనపు ఇఒ వెంకయ్యచౌదరి టిటిడి భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన విద్యార్థులుకు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, వెంకటయ్య, సోమన్నారాయణ, విఎస్‌ఒ రామ్‌కుమార్, పిఆర్‌ఒ నీలిమ, ఉద్యోగులు, భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇపి సెట్ ఇంజినీరింగ్ రెండో విడత ప్రవేశాల కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానికత అంశంపై న్యాయస్థానం ఆదేశాలు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈఏపీ సెట్ ఇంజనీరింగ్ రెండో విడత ప్రవేశాల కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. ఇంజనీరింగ్‌లో మొత్తం 77.72% సీట్లు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో కలిపి 1,53,964 సీట్లు ఉండగా 1,19,666 సీట్లు నిండాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 8,112 సీట్లకు గాను 6,751 సీట్లు భర్తీ కాగా ప్రైవేటు వర్సిటీల్లో,12,126 సీట్లలో 11 వేలు నిండాయి. ప్రైవేటు కళాశాలల్లో 1,33,726 సీట్లు ఉండగా 1,01,915 సీట్లు భర్తీ అయ్యాయి. అన్నింటిలో కలిపి 34,298 సీట్లు మిగిలాయి. క్రీడా కోటాకు సంబంధించి 677 సీట్లను కేటాయించలేదు.

శాప్ నుంచి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తికానందున దీన్ని వాయిదా వేశారు. రెండో విడత కౌన్సిలింగ్‌లో కోర్సులు,కళాశాలలను మార్చుకునేందుకు 28,735 మంది స్లైడింగ్ తీసుకున్నారు. తుది విడత కౌన్సిలింగ్‌లో 14,409 మందికి సీట్లు కేటాయించారు.

## సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్

### మహిళలకు వరం ఉచిత బస్సు ప్రయాణం: మంత్రి మండిపల్లి



**కడప, ఆగస్టు 15, ప్రభాతవార్త బ్యూరో** ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు వరం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం రాయచోటిలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మహిళలకు తమ ప్రభుత్వం ఇచ్చే గౌరవమని అభిప్రాయపడ్డారు. మహిళ సాధికారత కోసమే సిఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా వెలుగు, ఆర్డీనరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్ ఐడిలలో ఏదో ఒకటి చూపించి కండెక్టర్ ఇచ్చే జిరో ఫేర్ టికెట్‌తో ప్రయాణం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలోని మొత్తం 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి తెలిపారు. ప్రయాణాలకు అయ్యే ఖర్చును మహిళలు ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. అందుబాటులో ఉన్న బస్సులతో మొదలుపెట్టి అవసరం మేరకు భవిష్యత్తులో పల్లెవెలుగు కొత్త ఏసి బస్సుల్లో కూడా ప్రయాణించేందుకు వీలుగా సిఎం చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనంతో పాటు దీపం2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని తెలిపారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళలు రథసారదులుగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కోసమే అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు.

## తిరుమలలో భక్తులకు అందుబాటులోకి పద్మావతిసదనం వసతిగృహాం

**- ప్రారంభించిన చైర్మన్ నాయుడు**



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దాతల సహకారంలో విరాళాలతో నిర్మించిన పద్మావతి సదనం అతిధిగృహాన్ని శుక్రవారం ఉదయం టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రప్రభుత్వ స్పెషల్ సిఎస్ ఎంటి కృష్ణబాబుతో కలసి ప్రారంభించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం వెనుకవైపు 6 గదులతో నిర్మితమైన ఈ విశ్రాంతి భవనం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. విశాఖపట్నంకు చెందిన దాత మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ టి.శ్రీనివాసరావు ఈ అతిదిగృహాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దాతను టిటిడి చైర్మన్ నాయుడు అబినందించారు.

## అంకితభావంతో భక్తులకు సంతృప్తికర సేవలు

**- టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు**



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు అత్యంత అంకితభావంతో ఉద్యోగులు సేవలందించాలని, తిరుమల యాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కలిగించాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. సామాన్యభక్తులకు సాంకేతిక పరిజ్ఞానంతో మరింత తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను చైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. టిటిడి సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు భక్తులకు చేరవేయడంలో మీడియాప్రతినిధుల పాత్ర కీలకంగా ఉందని అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందాలి: సిఎస్ విజయానంద్



జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న సిఎస్ కె.విజయానంద్

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలోని పేదల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేయడం జరుగుతోందని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు.ఆయా పథకాల ప్రయోజనం గ్రామ స్థాయి వరకూ అర్హులైన వారందరికి అందాలన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన వేడుకలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత మహాత్మాగాంధి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన తదుపరి మువన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సిఎస్ మాట్లాడుతూ ముందుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభా కాంక్షలు తెలిపారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు అనేకమంది తమ ప్రాణ త్యాగాలు చేశారని ఆ మహనీయులందరి త్యాగాలను మనందరం ఒకసారి స్మరించు కోవాల్సిన శుభదినం నేడని పేర్కొన్నారు.జాతిపిత మహాత్మాగాంధి,రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్,త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య,అల్లూరి సీతారామ రాజు వంటి మహనీయులతో పాటు ఆనాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దామని చెప్పారు. సమాజంలోని పేదల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేయడం జరుగుతోందని ఆయా పథకాల లబ్దిని గ్రామ స్థాయి వరకూ అర్హులైన ప్రతి లబ్దిదారునికు సక్రమంగా చేరేలా మనం అందరం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని సిఎస్ విజయానంద్ పిలుపునిచ్చారు.పేదరికం నిర్మూలనే లక్ష్యంగా సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించే ఉద్యేశ్యంతో ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ ను ప్రారంభించడం జరిగిందని ఆకార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు,ఉద్యోగులు కృషి చేయాలని సిఎస్ సూచించారు.

పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళి మనుగడకు ముప్పుగా తయారౌతున్న ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించేందుకు 2026 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఎపిని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.

## స్వాతంత్ర్యదినోత్సవాన ఆకట్టుకున్న అశ్వప్రదర్శన

**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో 79వ స్వాతంత్ర్యదినోత్సవాన శుక్రవారం ఉదయం టిటిడి కళాశాలల ఎన్‌సిసి విద్యార్థులు అశ్వాలతో ప్రదర్శన ఆకట్టుకున్నాయి. లెఫ్టనంట్ కల్నల్ అనుఫ్ ఆధ్వర్యంలో గుడ్‌లక్, రోమన్‌ఫ్లేమ్, గగన్, ఫైటర్, రాణిఝాన్సీ, బ్లోరి పేర్లున్న అశ్వాలతో ఎన్‌సిసి క్యాడెట్లు పలు విన్యాసాలు చేశారు. మొదటగా జాతీయజెండా, టిటిడిజెండాలను ప్రదర్శించారు. క్యాడెట్లు అశ్వాలపై పరేడ్‌మైదానం చుట్టూ తిరుగుతూ చేసిన విన్యాసాలు అలరించాయి. టిటిడి నిఘాభద్రత విభాగం ఆధ్వర్యంలో పోలీసు జాగిలాల ప్రదర్శన కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## సర్వదర్శనానికి 24గంటలుపైనే



**తిరుమల,ఆగస్ట్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవుల రద్దీ నేపధ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వారాంతసెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. శుక్రవారం ఉదయానికి తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్ లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 24గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. వెలుపల క్యూలైన్లలో భక్తులకు భద్రతతోబాటు సౌకర్యాల కల్పనలో సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారిసేవకులు నిమగ్నమయ్యారు. సాయంత్రానికి 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు సంతృప్తికరంగా వీలైనంత త్వరగా ఆలయంలోపల దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వీయపర్యవేక్షణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్‌ఒ ఎస్టీవిరామ్‌కుమార్ సహకారంతో ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నారు.

## ఆలయాలు, మసీదుల వద్ద రెప రెప లాడిన 'తిరంగా ఝుండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శుక్రవారం ఆలయాలు, మసీదుల వద్ద తిరంగాఝుండా ఊంచా రహే హమారా' అన్నట్లు మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులు,కార్యకర్తలతో కలసి ఆనందోత్సాహాలతో నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ వారం రోజులుగా విద్యావంతులతో సమావేశాలు జరిపి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది.వారం రోజుల పాటు జమియతుల ఉలమ సేవా సమాజం తరఫున నిర్వాహకులు ముఫ్తీనయిం సాహెబ్ ప్రతి మసీదు వద్ద జాతీయ జెండాను ఎగుర వేయాలని సూచించారు. సమయం సూచించారు. తరువాత జామియా మస్జిద్ వద్ద కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని అక్కడకు అన్ని మసీదుల ముస్లింలు హాజరు కావాలని సూచించారు. రామచంద్రాపురంలోని మదరసాలో నిర్వాహకులు హాఫీజే ఖుర్ ఆన్ నసీం అఖ్తర్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురు వేసి వందన స్వీకారం చేసారు.జామియా మస్జిద్ వద్ద జరిగిన కార్యక్రమాలు విన్నూత్నంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు జిల్లా సదర్ ముఫ్తీ నయిం సాహెబ్‌లు పర్యవేక్షణలో జెండా ఎగురవేసారు.ఈ ప్రాంతం మువ్వన్నెల జెండాలతో,బెలూన్‌లతో రెప రెప లాడించారు.ఈ కార్యక్రమాల్లో జామియా మస్జిద్ అధ్యక్షులు బిఎస్ అక్రమ్‌సాహెబ్,శ్రీకాళహస్తి ఖాజీ సాహెబ్ మొహిద్దీన్ షరీఫ్ మౌలానా రైహాన్‌సాహెబ్ మౌలాన మహబూబ్‌బాషాసాహెబ్ మౌలాన ముహమ్మద్ అలి,అంజద్‌సాహెబ్,అబ్దుల్ కలాం చాన్‌బాషా,ఎస్ ఆర్ రఫీల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## జల వివాదాల కమిటీకి పేర్లు ప్రతిపాదించండి

**- రాష్ట్రానికి కేంద్ర జలశక్తి శాఖ లేఖ**

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేసే కమిటీ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి సభ్యుల పేర్లు తెలియచేయాలని కేంద్ర జలశక్తి శాఖ కోరింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌కు కేంద్ర జలశక్తి శాఖ సంయుక్త కార్యదర్శి ప్రదీప్‌కుమార్ అగర్వాల్ గురువారం లేఖ రాశారు.'జులై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తాజా జల వివాదాలపై చర్చించారు. పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు అధికారులు,నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని అంగీకరించారు. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాలతో పాటు కేంద్రం నుంచి సభ్యులను నామినేట్ చేయాలని నిర్ణయించారు. కాని సభ్యులుగా ఎవరిని నియమించాలో ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఏపీ వెంటనే కమిటీ సభ్యుల పేర్లను తెలియచేయాలి' అని లేఖలో కోరారు.

## ఎఐ సాంకేతికతతో మరింత త్వరగా శ్రీవారి దర్శనం

**- ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఎస్వీమ్యూజియం అభివృద్ధి**

**- స్వాతంత్ర్యదినోత్సవాన టిటిడి చైర్మన్ నాయుడు, ఇఒ శ్యామలరావు**



**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న తరుణంలో,కృత్రిమమేధ(ఎఐ)సాంకేతిక సహాయంతో మరింత త్వరగా భక్తులకు గోవిందుని దర్శనం చేయించేలా కార్యాచరణ సిద్ధంచేస్తున్నామని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. అశేషసంఖ్యలో భక్తులకు సేవలందిస్తున్న టిటిడి అధికారులు, ఉద్యోగులు, భద్రత సిబ్బంది,అర్చక సిబ్బంది,శ్రీవారిసేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి యావత్ ప్రపంచానికి శాంతిసౌఖ్యాలు ప్రసాదించాలని ప్రార్థించానన్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం టిటిడి పరిపాలనభవనం ప్రాంగణంలో టిటిడి ఇఒ శ్యామలరావుతో కలసి చైర్మన్ బిఆర్‌నాయుడు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయుడు తెలిపారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామన్నారు. భారగతదేశం ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడుతుందని తెలిపారు. ఈ శుభసమయంలో శ్రీనివాసుడు అందరికీ సకలశుభాలు కలగజేయాలని ప్రార్థిస్తున్నానన్నారు. తిరుమలలో అన్నప్రసాదాల నాణ్యత, లడ్డూల నాణ్యత పెంచి ఎక్కువమంది భక్తులకు అందిస్తున్నామన్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో ప్రతి మూడుగంటలకు ఒకసారి అన్నప్రసాదాలు, చిన్నపిల్లలకు పాలు అందిస్తున్నామన్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలోని ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఉదయం జారీచేసి సాయంత్రం దర్శనం చేయిస్తున్నామని తెలిపారు. తిరుమలలో కల్యాణకట్టను అత్యాధునికంగా దశలవారీగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాంటీడ్రోన్ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. నాలుగుకేంద్ర పాలిత ప్రాంతాలు, 15 రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదాల మేరకు ఆయారాష్ట్రాల రాజధానుల్లో ఆలయాల నిర్మాణం చేపడతామన్నారు. శ్రీవారిసేవ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు .నిత్యకైంకర్యాలను జీయ్యంగార్ల, ఆగమశాస్త్రనిపుణుల సలహా మేరకు ఆగమోక్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వార్త

మనం ఎలక్ట్రానిక్ సమాచారం, కంప్యూటర్ల యుగంలో జీవిస్తున్నాం. రాబోయే పది సంవత్సరాల్లో ప్రపంచంలో ప్రతి వస్తువు మారిపోతుంది. ఆ ప్రపంచం కోసం ఇప్పటి నుంచే సంసిద్ధం కావడం తప్పనిసరి.

-ఎ.బెర్గ్

# 'ఓటు' హక్కు పారదర్శకత ప్రధానం!

ఓట్లపై సర్వాధికారాలు స్వయంప్రతిపత్తి ఉన్న ఎన్నికల కమిషన్‌కు కొత్త చిక్కొచ్చిపడింది. బీహార్ ఎన్నికలకు ముందే బీహార్ బీమార్ పట్టుకున్నట్టుంది. బీహార్‌లో ఇటీవల చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియలో లోపాలు సుప్రీంకోర్టు ముందుకొచ్చాయి. పద్ధతి, పాడు లేకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) నిర్వహించి తొలగించిన 65 లక్షల మంది పేర్లనూ వెల్లడించాలని,ఎందుకు తొలగించారో కారణాలు, వారి చిరునామాలు సైతం బహిరంగపరచాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీం ఆదేశించింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం జిల్లాల వారీ ఎన్నికల అధికారులు తమతమ వెబ్‌సైట్లతోపాటు బీహార్ ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో కూడా ఆగస్టు 19లోగా ఈ వివరాలు అందించాల్సిందేనని స్పష్టంగా చెప్పింది. నిన్నమొన్నటి వరకు ఈ వివరాలను తాము ఎవరికీ ఇవ్వక్కర్లేదని, తామే ఫైనల్ అంటూ ఎన్నికల సంఘం భీష్మించుకు కూర్చొంది. విపక్షాలు తాము పట్టిన పట్టు విడవకుండా తాడోపేడో తేల్చుకోవాలని చూడటం వల్లనే జరుగుతున్న విధానపర లోపాలను బయట పెట్టగలిగింది. పిటీషన్లలో 'ది అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వారి అభ్యర్థన మేరకు జాబితా నుంచి తొలగించిన వారిపేర్లను ప్రచురించేందుకు తొలుత ఎన్నికల సంఘం అంగీకరించలేదు. కాలానుగుణంగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు సవరణలు చేపట్టే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. కాగా గుర్తింపు కార్డుల విషయంలో తకరారు పెట్టిన కమిషన్ తరపున తాజాగా కొత్త వాదనలు తెరపైకొస్తున్నాయి. పారదర్శకంగా ఉండాల్సిన ఎన్నికల సంఘం నిర్వంద్వంగా విపక్షాల వాదనను అంగీకరించకపోవడమే అసలు చిక్కు. సుప్రీంకోర్టు కూడా అదే చెప్పింది. ఇ.సి. మీద నమ్మకం లేకపోవడం వల్లనే రకరకాల అనుమానాలు తలెత్తుతున్నాయని మరణించిన వారి ఓట్లను తొలగించినప్పుడు, వేర్వేరు ప్రాంతాల్లో ఒకే వ్యక్తికి ఓట్లున్నప్పుడు, వేరే అసెంబ్లీ నియోజకవర్గాల్లో శాశ్వత స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారి జాబితా లుంటే బహిర్గతం చేయవచ్చు కదా! అని ఎన్నికల కమిషన్‌ను సుప్రీం న్యాయమూర్తులు ప్రశ్నించారు. ఇవన్నీ బహిర్గతం చేసి ఆగస్టు 22న నివేదికను సమర్పించాల్సి ఉంటుందన్నది తేటతెల్లం. ఎలక్షన్ ఫొటో, ఐడెంటిటీ కార్డు (ఎపిక్) నంబరుతో ఆ జాబితాలో తమ పేరును వెతుక్కోగలిగేలా సెర్చ్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంచాలని సూచించింది. ఇలా పారదర్శక విధానం ద్వారా ఓటర్లలో నమ్మకం కలిగించవచ్చునని ధర్మాసనం పేర్కొంది. ఈ జాబితాలను రాజకీయ పార్టీలకు ఇచ్చామన్న ఎన్నికల సంఘం వాదనను ధర్మాసనం అంగీకరించలేదు. రాజకీయ పార్టీలు, కార్యకర్తలపై ఓటరు తమ ఓటు హక్కును గుర్తించేందుకు ఆధారపడాల్సి రావడం సరైన విధానం కాదని ధర్మాసనం తేల్చింది. వెబ్‌సైట్లలో జాబితాలను పెట్టి పారదర్శకంగా వ్యవహరించమని ధర్మాసనం కోరింది. ఈ అనుమానాల నేపథ్యంలో ఓటు హక్కును ఏయే కారణాల చేత తొలగించారో విషయం తెలిస్తే ఆయా ఓటర్లు రెక్టిఫై చేసుకునే అవకాశాన్ని తీసుకుంటారు. తొలగించిన జాబితా స్థానిక,ఇంగ్లీషు వార్తాపత్రికలు, రేడియో, టెలివిజన్, మీడియాలో ప్రచురణ చేయాలంటూ ఆదేశించింది. ఇవన్నీ పారదర్శకతకు మార్గాలే. నిజానికి ఈసారి ఎన్నికల కమిషన్ ఎందుకో విపక్షాల సందేహాలను తీర్చేందుకు పారదర్శకత విధానంలో జాబితాలను వెబ్‌సైట్‌లో ఉంచేందుకు కాస్త వెనుకబాటుతనాన్ని ప్రదర్శించింది. ఇందులో ప్రత్యేకించి అంతరార్థమేదీ లేకున్నా ఏదో దాయాలన్న ఆలోచనలో ఉందనే అభిప్రాయం మరింత బలపడే విధంగా వ్యవహరించింది. అందువల్లనే విషయం సుప్రీం కోర్టు వరకు చేరింది. తమ ఓట్లు గల్లంతైందని అనుకున్న వారు తగు ఆధారాలతో వెబ్‌సైట్‌లోకి వెళ్లి వెతుక్కొని కారణాలుంటే ఓటరు పోలింగ్ అధికారులందరికీ అందుబాటులో ఉండే అవకాశం లేని ధ్రువపత్రాలు ఎన్నుంటే ఏం,అసలు సిసలైన ఆధార్ ధ్రువీకరణ పత్రంలో ఆ జాబితాలో లేనప్పుడు అన్నది విపక్షాల మాట. కర్ణాటకలోని మహదేవ్‌పురం నియోజకవర్గంలో లక్ష నకిలీ ఓట్లను గుర్తించామని రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో ప్రకటించిన మరునాడే 'సెర్చ్ ఆప్షన్'లు తీసేసారు. ఇదో కొత్త సందేహం.తమ ఓట్లు గల్లంతైందని అనుకున్న వారు తగు ఆధారాలతో వెబ్‌సైట్‌లోకి వెళ్లి వెతుక్కొని కారణాలుంటే ఓటరు పోలింగ్ అధికారుల వద్ద కెళ్లి తగు ధ్రువీకరణ పత్రంగా సమర్పించి ఓట్లను పునరుద్ధరించుకోవచ్చు. ఈ తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఓట్ల దొంగలకు సందేశంగా అభివర్ణించింది. ఒక పక్క ఓటు చౌర్యం జరిగిందంటూ రాహుల్ గాంధీ గొంతెత్తగానే 'ఓటు చౌర్యం' అని అనడానికి వీల్లేదని, ఇతరత్రా సందేహాలుంటే అడగాలని ఎన్నికల సంఘం కోరింది. ప్రజల ఓటు హక్కు కోల్పోనివ్వబోమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు.బీహారులో 'సర్' ఓటర్ల సవరణ జాబితా విషయంలో కాంగ్రెస్ పోరాటానికి సుప్రీం కోర్టు తీర్పుతో ఒక సంతృప్తికరమైన పరిష్కారం లభించినట్లైంది. పార్లమెంటులో, బీహార్‌లో ఓట్ల సవరణ ప్రక్రియలో అవకతవకల విషయమై రాహుల్ గాంధీ చర్చ పెట్టమంటే స్పీకర్ వాయిదాలతో కాలం గడుపుతున్నారని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. రాజ్యాంగ బద్ధంగా స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల సంఘం బీహార్ విషయంలో సృష్టించిన సమస్యకు తెరపడడం ప్రజాస్వామ్యవాదుల విజయంగా భావిస్తున్నారు.ఇకపై బీహార్ నుంచి రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'కు మార్గం సుగమం.

పరుగెత్తేవారు వెనక్కి చూడకుండా ఎలా పరుగెడతారో, విజయం వైపు పయనించేవారు కూడా ముందుకే కానీ వెనక్కి చూడకూడదు.



ఆస్కార్ వైల్డ్

చదవగలిగిన వాడికి, ధ్యానం చేయగలిగిన వాడికి సాయం కాలాలు సరదాగా గడుస్తాయి. జీవితం విసుగ్గా ఉండదు.



లోవెల్

# మాటల్లోనే వ్యవ'సాయం'

**పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ సేన్ కమిటీ సూచనల మేరకు 'వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను సంస్కరించారు. మద్దతు ధరను నిర్ణయించడంలో ఈ కమిషన్‌ది కీలకపాత్ర. ఏదిఏమైనా ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. అన్నదాతలకు ఇంత అన్యాయం కళ్లముందే జరుగుతుంటే తమది రైతుల ప్రభుత్వమని, తాము అన్నదాతల పక్షపాతి అంటూ, రైతుల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకుంటూ వాచావాత్సల్యంతో కాలం గడపడం న్యాయం కాదు.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటడం లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతో పాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో పథకాలు చేపడుతున్నా రైతుల జీవనంలో ఆశించిన మార్పు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో అటు వ్యవసాయాన్ని వదలలేక, మరో వృత్తి చేతకాక అందులోనే కృంగికృశించి పోతున్నారు. రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణమవుతున్నాయి. ప్రకృతి ఎందుకో ఏమోకానీ రైతుల పట్ల పగబట్టి, పంతం బూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, కుంభవృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. దేశంలోని కొన్ని రాష్ట్రాలు వరదల బీభత్సంతో అల్లాడిపోతుంటే మరి కొన్ని ప్రాంతాలు చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. వేసిన పంటలు చేతికి వచ్చేవరకు నమ్మకంలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలు తెలుగు రాష్ట్రాలతో దేశంలోని అనేక ప్రాంతాల్లో జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. క్లౌడ్‌బరస్ట్‌లతో ప్రధానంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలకు జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. జమ్ముకాశ్మీర్ కొండల్లో నిన్న క్లౌడ్‌బరస్ట్ బీభత్సం సృష్టించింది. మచైల్ మాత ఆలయానికి వెళుతున్న యాత్రికులపై విరుచుకుపడింది. దాదాపు అరవై మందికిపైగా చనిపోగా, మరొక వంద మంది గల్లంతైనట్లు చెపుతున్నారు.మరెందరో క్షతగ్రాతులయ్యారు. అయితే ఐదువందల మందికిపైగా శిధిలాల కింద ఉన్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అభిప్రాయపడడం ఆందోళన కలిగిస్తున్నది. ఇక దేశవ్యాప్తం వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. ఈ వానలు వరదలకు వేలాది ఎకరాల్లోని పంటలు నీట మునిగాయి. ముఖ్యంగా మిర్చి,పత్తి లాంటి వాణిజ్య పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా వుంది. ఇవన్నీ ప్రకృతి చేస్తున్న విన్యాసాలకు రైతులకు వస్తున్న కష్టాలు. ఇక తోటి మానవుడు చేసున్నదగా, దోపిడీ, మోసాలను అన్నదాతలు అధిగమించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయా దాక్షిణ్యాల మీదనో అన్నదాతలు బతకాలని కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, రాజ్యాంగబద్ధంగా కల్పించినవి వారికి సకాలంలో అందిస్తే చాలు. కానీ ఈ బాధ్యతను నిర్వహించ డంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థి తులు దాపురిస్తున్నాయి. ఈ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామన్నట్టు ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. విత్తేదగ్గర నుండి విక్రయించే వరకు అన్నీ మోసాలే. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ఈ విషయంపై ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే

## ఒక్క మాట

ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతు న్నాయి. నాసిరకం విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడంపై రెండేళ్లక్రితం తెలంగాణ హైకోర్టు జోక్యంచేసుకొని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాలకోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. రాష్ట్రంలో రైతులు మంచి దిగుబడులు వస్తాయనే ఆశతో ప్రైవేట్ వ్యాపారుల మాట విని విత్తనాలు కొని నష్టపోతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ ఉత్తరంలోని అంశాలను పరిశీలించిన ధర్మాసనం ప్రభుత్వ కార్యదర్శి, వ్యవసాయరంగ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరు ఉన్నత అధికారులకు నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాల్చుతున్నది. తలతాకట్టు పెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత చివరి దశకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో లేక నకిలీవనో తేలితే అన్నదాత కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి అప్పు తెచ్చే మార్గం లేక, మరో తోవకానరాక అప్పులవాళ్ల ముందు తలవంచుకోలేక ఎందరో అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఇదేదో ఇప్పటి ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత, రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తోంది.రానురాను పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒకటైన ఈ నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా, చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా అవి ఆగడం లేదు. అసలు విత్తన చట్టంలోనే లోపం ఉంది. ఆ చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయ శాఖా ధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్ప విత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవి నీతి చోటు చేసుకోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు రైతు లను పీడిస్తున్నాయి. విత్తన నాణ్యత నిర్ధారణ పరీక్షలు మొక్కుబడిగా మారాయి. ఇక క్రిమిసంహారక మందుల గురించి ఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. నకిలీ ఏదో నాసిరకం ఏదో తెలియని పరిస్థితి. మొన్న మామిడి పంటకు వచ్చిన బంకతెగులు ఎన్ని మందులు, ఎన్నిసార్లు పిచ్చికార్లు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. విత్తన చట్టాన్ని మరింత పటిష్టంచేసి రూపొందించిన ప్రతిపాదనలు దశాబ్దకాలంగా పెండింగ్‌లో పెట్టారు. దాదాపు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఇవన్నీ ఒక ఎత్తైతే అన్నిటికంటే ముఖ్యమైనది, మూలమైనది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇక కూలీల రేట్లువిపరీతంగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ, వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి మరెన్నో వ్యయప్రయాసలకు లోనై సాగు చేసినా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తే నష్టం వస్తుందనే ఆలోచనతో వ్యవసాయానికే మంగళం పాడిన రైతులు ఎందరోఉన్నారు.కాడి కింద పెడుతున్నారు. రానురాను ఈసంఖ్య పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో, ఖర్చులు ఎలా అంచనా వేస్తారో అన్నదాతలకే కాదు మరెవరికి అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని, వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భాను ప్రతాప్ సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ సేన్ కమిటీ సూచనల మేరకు 'వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను సంస్కరించారు. మద్దతు ధరను నిర్ణయించడంలో ఈ కమిషన్‌ది కీలకపాత్ర. ఏదిఏమైనా ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. అన్నదాతలకు ఇంత అన్యాయం కళ్లముందే జరుగుతుంటే తమది రైతుల ప్రభుత్వమని, తాము అన్నదాతల పక్షపాతం అంటూ, రైతుల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకుంటూ వాచావాత్సల్యంతో కాలం గడపడం న్యాయం కాదు. •

# ప్రభుత్వ పాఠశాలల భద్రతపై నీలినీడలు

సి. హెచ్. ప్రతాప్

రాజస్థాన్‌లోని ఝలావార్ జిల్లాలో ఇటీవల జరిగిన విషాద ఘటనలో ప్రభుత్వ పాఠశాల భవనం పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల భద్రతాప్రమాణాల లోపం, నిర్లక్ష్యం,అవినీతి, పర్యవేక్షణలో తలెత్తిన లోపాలు ఈ ప్రమాదం వెనుక ఉన్న అసలు కారణాలు. ప్రభుత్వ పాఠశాలలు దేశంలో లక్షలాది చిన్నారులకు విద్యఅందిస్తున్నాయి. అయితే, భవనాల వయసు, పాడుబడిన నిర్మాణాలు, తగిన మరమ్మత్తుల లేమి, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వల్ల ప్రతిరోజూ విద్యార్థులు ముప్పులో ఉంటున్నారు. కొన్ని రాష్ట్రాలలో ఆయా విద్యాశాఖలు సుమారుగా మూడు వేలకు పైగా పాఠశాలల దుస్థితిని గుర్తించి వాటి మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించినప్పటికీ, ప్రభుత్వ పరంగా వాటి విడుదలలో నెలల తరబడి ఆలస్యం జరుగుతోంది. ఇది పరిపాలనా వైఫల్యం మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాల ప్రాణ భద్రత పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. భద్రత కేవలం భవనాలకే పరిమితం కాదు.కొన్ని పాఠశాలలలో నైట్ వాచ్‌మెన్ లేకపోవడం వల్ల పాఠశాలలు రాత్రివేళల్లో దోపిడీ, ధ్వంసం, అసాంఘిక కార్యకలాపాలకు వేదికవుతున్నాయి. ఇటీవల అమరచింత పట్టణ ప్రభుత్వ పాఠశాలలో తలుపులు, బెంచీలు ధ్వంసం చేయడం, కిటికీలు పగలగొట్టడం, పాఠశాల ఆవరణలో మద్యం తాగి సీసాలు పగలగొట్టడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. కంప్యూటర్లు, టీవీలు, రికార్డులు, ఇతర విలువైన సామాగ్రి ఉన్నందున, పాఠశాలల్లో రాత్రిపూట వాచ్‌మెన్ నియామకం అత్యవసరం. గ్రామీణ,పట్టణ అంచు ప్రాంతాలలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు, వికలాంగుల సౌకర్యాలు లేని పాఠశాలలు ఇప్పటికీ ఉన్నాయి. డిజిటల్ యుగంలో కూడా అనేక పాఠశాలల్లో కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయాలు లేవు. ఇది విద్యా అసమానతను పెంచుతోంది. భవనాల పటిష్టతపై పర్యవేక్షణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదు. వర్షాకాలం ముందు భద్రతా పరీక్షలు తప్పనిసరిగా జరగాలని నిబంధన ఉన్నా, అనేక చోట్ల అవి పత్రాలపైనే పూర్తవుతున్నాయి. టెండర్లలో అవినీతి, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం వంటి అంశాలు సమస్యను మరింత పెంచుతున్నాయి. ఝలావార్ ఘటన అనంతరం మంత్రి మదన్ దిలావర్ చేసిన వ్యాఖ్యలు పాలక వర్గం బాధ్యతారాహిత్యానికి ఉదాహరణగా నిలిచాయి. ఇటువంటి వ్యాఖ్యలు బాధిత కుటుంబాల వేదనను పెంచడమే తప్ప, సమస్య పరిష్కారానికి దోహదం చేయవు. విద్యా భద్రతలో బాధ్యత స్పష్టంగా నిర్ణయించబడాలి. ప్రైవేట్/అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల రక్షణ బాధ్యత యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఉంటుంది.ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌ఛార్జి, ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది బాధ్యత వహించాలి. పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. నూతనవిద్యా విధానం, సమగ్ర శిక్షా, పీఎంశ్రీ స్కూళ్లు వంటి పథకాలను కేవలం ప్రచారపూరితంగా కాకుండా, కఠిన పర్యవేక్షణతో అమలు చేయాలి. నిధుల విడుదల వేగవంతం చేయాలి. ప్రజా పర్యవేక్షణను తప్పనిసరి చేయాలి. ప్రతి సంవత్సరం పాఠశాల భవనాల భద్రతా సర్టిఫికెట్‌ను పునరుద్ధరించాలి. ఝలావార్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులకు నిజమైన నివాళి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడమే అవుతుంది. భద్రత, నాణ్యమైన విద్య అందించడం పిల్లల ప్రాథమిక హక్కు. •

# ప్రజావాక్కు



### శునకాలపై సుప్రీం తీర్పు సమంజసమే

పట్టణాలు, పల్లెల్లో గ్రామ సింహాలు హల్చల్ చేస్తూ చిన్నాపెద్దా అనకుండా అందరినీ వెంబడిస్తూ మూగజీవుల్నే కాక చిన్నపిల్లలను కూడా కుక్కలు చింపిన విస్తర్లలా చీరేస్తూ చంపుకు తింటూ,భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయం ప్రతిదినం మాధ్యమికాలద్వారా, ప్రత్యక్షంగానూ మనం గమనిస్తూనే ఉన్నాం.భారతఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు శునకాల గురించి ఇచ్చిన తీర్పు అందరికీ ఆమోదయోగ్యమే.కాని జంతు ప్రేమికుల పేరుతో రోడ్డుల మీదకు వచ్చి ర్యాలీలు చేస్తున్న వారికిమాత్రం వీధుల్లో అనుభవిస్తున్న ప్రత్యక్షనరకం కనబడలేదా? వారికే కాదు తీర్పునిచ్చిన ఉన్నత న్యాయాధిపతులకు కూడా పెంపుడు జాగిలాలు ఉంటాయి.వారెలా? దేశంలో ప్రతిచోటా శునక సంరక్షణా కేంద్రాలనేర్పాడు చేసుకొని గ్రామసింహాల గోల నుంచి ప్రజలకు ఇతర ప్రాణులకు రక్షణ కల్పించాలి.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### తెలుగు, హిందీపై వివక్షత

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలలో 5వ తరగతి నుండి10 వ తరగతి వరకు హిందీ తెలుగు భాషలపై విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతుంది. తెలుగు, హిందీ టీచర్స్ బోధించడం లేదు. వారు సమయపాలన పాటించడం లేదు. గ్రామర్ ఒత్తులు దీర్ఘాలు వంటి భాష నైపుణ్యాలను నేర్పించడం లేదు. ఆలస్యంగా గురుకులాలకు రావడం సంతకాలుపెట్టుకునివెంటనే ఇంటికి పోవడం జరుగుతుంది. ఈ విధానం వలన విద్యార్థులకు హిందీ, తెలుగు నాణ్యమైన బోధన అందడం లేదు.

- రాపాక. రవీందర్, జనగాం

### కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల కల్తీ, నకిలీ సరుకులకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా ఆహారపదార్థాలు కృత్రిమంగా తయారు చేయడం జరుగుతుండడంవిచారకరం. ప్లాస్టిక్ బియ్యం, ప్లాస్టిక్ గుడ్లు ,కృత్రిమ మాంసం, నల్ల బియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే ప్రజల ఆరోగ్యంపై వీటి ప్రభావం పడుతుంది. కల్తీతో కూడిన పదార్థాలు ప్రజల ఆరోగ్యం పై దుష్ప్రభావం చూపుతుంది.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### ఎన్నికలపై నమ్మకమే ప్రజాస్వామ్యానికి ప్రాణం

బీహారులో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణలు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూలో ఓటుచోరీ జరుగుతోందని,దాన్ని సరిదిద్దాలని కోరుతూ మూడు వందల మంది ప్రతిపక్ష ఎంపీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చెయ్యడం ప్రాముఖ్యత కలిగిన వార్త.వారిని ఎన్నికల కమిషన్ తమను కలిసేందుకు అనుమతినిస్తే సరిపోయేది..సబబుగా ఉండేది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గత కొంత కాలంగా, బీహారు అంశమే కాకుండా,గత సార్వత్రికఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు కొన్ని ఆధారాలతో బలంగా చెప్తున్నారు. కర్ణాటకలో ఒక పార్లమెంటు నియోజక వర్గంలో లక్ష ఓట్లకు పైగా మతలబు జరిగినట్లు, అలాంటి ఉదంతాలు దేశ వ్యాప్తంగా ఉన్నట్లు, తద్వారా అధికార పక్షానికి మేలు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆరోపణల తీవ్రత దృష్ట్యా ఎన్నికల కమిషన్ సందేహ నివృత్తి చేయాల్సింది.సరైన రుజువులతో ఆయన వాదన నిపూర్వపక్షం చేసి ఉంటే అది దేశ ప్రజలకు మంచి సందేశం ఇచ్చినట్లు ఉండేది.పైగా అలా చెయ్యడం దాని బాధ్యత కూడా.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ఆలోచించి వేతనాలివ్వండి

అనేక పరీక్షలు వ్రాసి కఠినమైన అలజడిని వత్తిడిని తట్టుకొని పిల్లలతోట్రాన్సఫర్లు ఎదుర్కొని దీర్ఘకాల సర్వీస్‌చేసి రిటైర్ అయ్యేటువంటి వారికి వారు జీవితాంతం చేసిన సేవల గుర్తింపుకు పెన్షన్‌లు ఇవ్వడం ఒక మహాసహాయం.అంతేగాని పార్టీ నుంచి పార్టీలు మారి 5 సంవత్సరాలు కూడాసొంత ప్రయోజనాలకే సమయం కేటాయించి కోట్ల ఆస్తులు పెంచుకోనే ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు జీతాలు వరకూ బానేవుంది.ఎంత సర్వీస్ చేశారని అంతపెద్ద పెన్షన్లు సార్. ప్రభుత్వం కొంచెం ఆలోచించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ఉపాధి హామీ కల్పించాలి

తెలంగాణలో పెరిగిన నీటి వసతులు భూమి అభివృద్ధి కార్యక్రమాలను ఉపాధి హామీ కింద చేసేందుకు హామీ ఇస్తున్నాయి. ఒకప్పుడు ముకికి తుమ్మలు మొలిచిన నెలలు నేడు సాగు యోగ్యంగా మారడానికి ఉపాధి హామీ హామీ పడుతుంది. చిన్నచిన్న గూడెంలలో కూడా ఎక్కువలో ఎక్కువగా 10 నుండి 15ఎకరాలలో మాత్రమే పాడుబడ్డ భూములున్నాయి. అంటే మెరుగు పడిన పరిస్థితికి నిదర్శనం.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మానవ హక్కులపై అగ్రరాజ్యం ద్వంద్వనీతి

మహమ్మద్ ఆరిఫ్

తనను తాను అగ్రరాజ్యంగా చెప్పుకుంటూ.. ప్రపంచ దేశాలకు పెద్దన్నలా వ్యవహరిస్తున్నానని భావిస్తున్న అమెరికా రష్యా,ఉక్రెయిన్, ఇజ్రాయెల్, గాజా యుద్ధాల పట్ల ద్వందనీతిని ప్రదర్శిస్తున్నది. ఉక్రెయిన్ పై రష్యా దాడికి పరోక్ష సహకారం అందిస్తున్నారనే ఆరోపిస్తూ ట్రంప్ ఇప్పటికే భారత్‌పై 25శాతం సుంకాలు విధించారు. అయినా ఇండియా వెనకడుగు వేయకపోవడంతో తాజాగా మరో 25 శాతం సుంకాలను పెంచుతున్నట్లు ప్రకటించారు.అంటే భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం సుంకాలు అమలవుతాయన్న మాట. అంతేకాకుండా రష్యాకు సహకరించే చైనాతోపాటు ఇతర దేశాలపైనా చర్యలుంటాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో సామాన్య పౌరుల మరణాల గురించి ప్రస్తావిస్తున్న అమెరికన్ ప్రెసిడెంట్‌కు ఇజ్రాయెల్, గాజా యుద్ధంలో మరణిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధుల మృత్యుఘోష వినిపించడం లేదా? ఆకలితో అలమటిస్తూ పోషకాల లోపంతో మరణిస్తున్న చిన్నారుల ఆర్తనాదాలు చెవికెక్కడం లేదా? స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు అంటూ ప్రపంచానికి ప్రవచనాలు బోధించే అమెరికా రెండు ప్రధాన యుద్ధాల పట్ల ద్వందనీతిని ప్రదర్శిస్తున్నది. అగ్రరాజ్యం మాటలు, చేతల మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపిస్తున్నది. దీంతో అగ్రరాజ్యం నైతికతలో రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని స్పష్టంగా అర్థమవుతున్నది. నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ పావులు కదుపుతున్నదని తెలియగానే 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ పై రష్యా దాడులు ప్రారంభించింది. అయినా 2022లో ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయగా దాడులను మరింత ముమ్మరం చేసింది. ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రరాజ్యాన్ని సైతం హెచ్చరించింది. అయితే సభ్యత్వం ఇవ్వాలా? వద్దా? అనేదానిపై నాటో దేశాలు ఇప్పటికీ తమ నిర్ణయాన్ని ప్రకటించకపోయినా రష్యా దాడులను అవి ఖండించాయి. రష్యా చర్యలను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా, ఐరోపా భద్రతకు ముప్పుగా అభివర్ణించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా చమురు, గ్యాస్, వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు విధించాయి. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవద్దని ఇతర దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయి. అంతేకాకుండా అమెరికాతోపాటు జర్మనీ, బ్రిటన్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్స్, పోలాండ్,లిథువేనియా వంటి యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు యుద్ధ ట్యాంకులు, యాంటీ ట్యాంక్ క్షిపణులు డ్రోన్లు, ఇతర ఆయుధాలు సరఫరా



చేయడమే కాకుండా ఆర్థిక సహకారమందిస్తున్నాయి. మరో వైపు రష్యా ఆస్పత్రులు, పాఠశాలలపైనా దాడులు చేస్తున్నదని గగ్గోలు పెడుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన ఏడాదిన్నర తర్వాత అంటే 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ గాజా యుద్ధం ప్రారంభమైంది. అయితే ఇక్కడ ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. పాఠశాలలు, ఆస్పత్రులు, సామాన్య పౌరులు నివసించే ఇండ్లు అనే తేడా లేకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నది. చిన్నారులు, మహిళలు, వృద్ధులను సైతం బలితీసుకుంటున్నది. మానవతా సహాయం అందకుండా అడ్డుగోడగా నిలిచి ఆకలి మరణాలకు కారణమవుతున్నది. కానీ ఇవేమీ అగ్రరాజ్యం అమెరికాకు కనిపించడం లేదు. అయితే గాజాపై దాడులను కనీసం ఖండించని అమెరికా మరోవైపు ఇజ్రాయెల్‌కు బిలియన్ డాలర్ల ఆయుధాలను సరఫరా చేస్తున్నది. యుద్ధ నేరాల విషయంలో రష్యా పట్ల కఠినంగా వ్యవహరించిన అమెరికా ఇజ్రాయెల్ విషయంలో మాత్రం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో వచ్చిన తీర్మానాలను వీటో చేసింది. ఇజ్రాయెల్ యథేచ్ఛగా అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎటువంటి ఆంక్షలు విధించలేదు. కనీసం విమర్శించలేదు. గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. 2023 అక్టోబర్ నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో సుమారు 6080 వేల మంది వరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18వేల మంది చిన్నారులు ఉండగా, 15వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. 19 లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టంచేసింది. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80 శాతం మంది చిన్నారులుండడం మనసులను కలచివేస్తున్నది. అదే ఉక్రెయిన్‌లో పౌరమరణాలు 11 వేలవరకు మాత్రమే ఉంటాయని ఒక అంచనా. అంటే గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. ఇలాంటి నీతి ప్రపంచానికి ఎప్పటికైనా ముప్పే. మానవ హక్కుల విషయంలో రష్యాను పదేపదే విమర్శిస్తున్న అమెరికా.. ఇదే ఇజ్రాయెల్ విషయంలో మాత్రం మౌనంగా ఉండడం అగ్రరాజ్యం ద్వందనీతికి నిదర్శనంగా నిలుస్తున్నది. అంటే మానవ హక్కులు అనేది రాజకీయ ప్రయోజనాలు సాధించేందుకు ఒక ఆయుధంలా మాత్రమే పని కొస్తున్నాయనేది స్పష్టమవుతున్నది. ఇప్పటికే బ్రెజిల్‌తో పాటు మరికొన్ని దేశాలు అమెరికా ద్వంద్వ వైఖరిని విమర్శించాయి. అగ్రరాజ్యం వహిస్తున్న ఈ ద్వంద వైఖరి అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ, నైతికతపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ప్రపంచ శాంతి,స్థిరత్వానికి ఎప్పటికైనా ముప్పే. అంతర్జాతీయ చట్టాలు, మానవ హక్కులపట్ల అందరికీ సమానమైన విధానం అవలంభించడంద్వారా మాత్రమే అమెరికా అంతర్జాతీయంగా తన విశ్వసనీయతను నిరూపించుకోగలదు. •

# భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు



కాంక్షలు, న్యూఢిల్లీ సామాజిక-ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాల్లో విజయన్ని సాధిస్తూ..

**వాషింగ్టన్, ఆగస్టు 15:** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఆయా దేశాధి నేతలు, మంత్రులు పేర్కొన్నారు.

తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున శుభాకాంక్షలు అని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన్య భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యుఎస్ మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని, ఉభయ దేశాల సంబంధాలు ఎంతో దృఢమైనవని ఆయన అన్నారు. భారత్, అమెరికా మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నాయని రూబియో అన్నారు.

భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, న్యూఢిల్లీ సామాజిక-ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాల్లో విజయన్ని సాధిస్తూ.. శరవేగంగా ముందుకు సాగుతోందని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోందన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోందని, భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తాము విలువైనదిగా భావిస్తున్నామని ఆయన అన్నారు. తమ ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నామని పుతిన్ అన్నారు.

భారత్‌కు ఇజ్రాయెల్ ఎంబసీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామని పేర్కొంది.

భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ మాల్దీవులకు ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని ఆకాంక్షిస్తున్నట్లు మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.

భారత ప్రజలకు సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు తమ ఉభయ దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయన్నారు. మరిన్ని దౌత్య సంబంధాల కోసం ఎదురుచూస్తున్నామని ఆయన అన్నారు.

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు.



## 100 మీటర్ల జాతీయ పతాకంతో సైనికుల తిరంగా యాత్ర

**తవాంగ్(అరుణాచల్), ఆగస్టు 15:** హిమాలయ పర్వత శిఖరాలు జాతీయ జెండాలోని మూడు రంగులతో నిండిపోయాయి. 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానిక గిరిజనులు కలిసి 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని చేతబూని కదం తొక్కారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లా చునా సరిహద్దు ప్రాంతంలో ఈ అద్భుతమైన, అపూర్వమైన దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సైన్యానికి చెందిన గజరాజ్ కార్ప్స్ ఈ తిరంగా యాత్రకు నేతృత్వం వహించింది. ఈ యాత్రలో 160 మంది గోర్ఖా సైనికులు, 25మంది ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) సిబ్బందితో పాటు మాగో, చునావంటి మారుమూల పల్లెల నుంచి సుమారు 150మంది గ్రామస్థులు పాల్గొన్నారు. పసిపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ భుజం భుజం కలిపి నడవడంతో ఆ ప్రాంతమంతా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలతో నిండి పోయింది. అసిస్టెంట్ కమిషనర్ థుటన్ వాంగ్చు నేతృత్వంలోని సివిల్ అడ్మినిస్ట్రేషన్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులను భాగస్వాములను చేసింది. ఈయాత్రలో వారణాసిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ టిబెటన్ స్టడీస్‌కు చెందిన 23మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు కూడా పాల్గొనడం విశేషం. ఈ భారీ ప్రదర్శన అనంతరం దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రదర్శించారు. యాత్రలో పాల్గొన్న సైనిక, పౌరవిభాగాలు, గ్రామస్థులు కలిసి ప్లాస్టిక్‌రహిత జోన్ పేరుతో పరిశుభ్రతా కార్యక్రమంచేపట్టారు. ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించి, సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈకార్యక్రమంపై అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ హర్షం వ్యక్తం చేశారు. శిఖరాగ్ర ప్రాంతాల్లో ఇదే నిజమైన భారతస్ఫూర్తి అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాగో, చునా గ్రామాల్లోని ప్రతిఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసి స్థానికులు తమ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్రం అనేది అందరి సమష్టి బాధ్యత అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

# చర్చలు విఫలమైతే భారత్‌పై మరిన్ని సుంకాలు

### అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్



**వాషింగ్టన్, ఆగస్టు 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం అలాస్కాలో జరగనున్న చర్చలు విఫలమైతే భారత్‌పై అదనంగా మరోసారి అమెరికా ప్రభుత్వం సుంకాలు విధిస్తుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ హెచ్చరించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ట్రంప్, పుతిన్ మధ్య అలాస్కాలో జరగనున్న చర్చలు అనుకూల ఫలితాలు సాధించడంలో విఫలమైన పక్షంలో భారత్‌పై అదనపు సుంకాలు వడ్డించక తప్పదని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అదనంగా సుంకాలు విధించామని, పరిస్థితి తమకు అనుకూలంగా లేకపోతే భారత్‌పై మరోసారి అదనపు సుంకాలు విధించడమో లేదా ఆంక్షలు విధించడమో తమ ప్రభుత్వం చేపడుతుందని స్కాట్ హెచ్చరించారు. భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురును, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నందుకు మరో 25శాతం సుంకాలను జరిమానాగా విధించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం సాగిస్తున్న రష్యాకు భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. అమెరికా విధించిన సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగి పోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇంత భారీ స్థాయిలో సుంకాలు విధించడాన్ని అన్యాయం, అసంబద్ధంగా భారత్ అభివర్ణిస్తూ తమ జాతీయ ఇంధన భద్రత కోసం చమురు దిగుమతులు అనివార్యమని సమర్థించుకుంది.

## ఐఫోన్‌ను హ్యాక్‌చేస్తే రూ.17.52 కోట్ల రివార్డు


### సవాల్ చేసిన యాపిల్ సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రపంచవ్యాప్తంగా ఇటీవలికాలంలో మొబైల్‌ఫోన్లను హ్యాకింగ్‌చేసే హ్యాకర్లు ఎక్కువయిపోయారు. సైబర్‌నేరాలు పెరిగిపోతున్నాయి. క్లిక్‌చేస్తేచాలు ఖాతాల్లో సొమ్ములు పోతున్నాయి. మొబైల్‌ఫోన్ సాయంతోనే మొత్తం అన్ని అక్రమాలు సాగిపోతున్నాయి. ఐఫోన్‌ను అయితే ఐఫోన్ మాత్రం ఇందుకు భిన్నంగా తయారవుతోంది. హ్యాకింగ్‌కు వీలుకాని వ్యవస్థలను తమ ఐఫోన్లలో నిక్షిప్తం చేస్తున్నట్లు చెపుతోంది. తమ ఐఫోన్లను హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు రివార్డు ఇస్తామని యాపిల్ సంస్థ సవాల్‌చేసింది. కంపెనీ సెక్యూరిటీ బౌంటీ(బహుమతి) కార్యక్రమంలో భాగంగా తమ ఐఫోన్ సిస్టమ్స్‌ను బ్రేక్ చేసిన వారికి నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించింది. భౌతికపరమైన యాక్సెస్ ద్వారా డివైస్ అటాక్ చేయగలిగితే రూ.1.31 కోట్లు, యూజర్ ఇంటరాక్షన్ ద్వారా నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.2.18 కోట్లు అందిస్తారు.

## చషోటి వరదల్లో మృతుల సంఖ్య 65

### ఇప్పటికీ ఆచూకీ తెలియని 500 మంది

### అన్నివిధాలా ఆదుకుంటామని మోడీ భరోసా




**శ్రీనగర్, ఆగస్టు 15:** జమ్ముకాశ్మీర్ కొండల్లో నెలకొన్న ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 65కి పెరిగింది. ఆకస్మిక వరదల్లో ఇప్పటికీ 500 మందికిపైగా ఆచూకీ తెలియడంలేదని వెల్లడి అయింది. తీవ్ర గాయాలతో బాధపడుతున్న 167 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కిష్త్వార్‌జిల్లాలోని చషోటి గ్రామంలో సంభవించిన ఈ వరదలు ప్రకృతి భయానక వాతావరణాన్ని సృష్టించినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా 500 మందికిపైగా ఇప్పటికీ అ వరదల్లో చిక్కుకుని ఉంటారని చెపుతున్నారు. ఈ సంఖ్య సుమారు 1000ని దాటవచ్చని మరికొందరు చెపుతున్నారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఒమర్ అబ్దుల్లా చషోటి గ్రామం విలయంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే ఈ పరిస్థితిపై వాకబు చేసారని, తనతో ఫోన్‌లోమాట్లాడారని, జమ్ముకాశ్మీర్ విలయంనుంచి రాష్ట్రానికి అవసరమైనంత తోడ్పాటును అందిస్తామని చెప్పారు. మా ప్రభుత్వం, మారాష్ట్రప్రజలు ఈ మేఘవిస్ఫోటనంతో అపారనష్టం చవిచూసారని, అనేక మంది దుర్మరణం పాలయ్యారని, రాష్ట్రచరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా నష్టం సంభవించిందని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఆర్మీ సేవలతోపాటు స్థానిక వలంటీర్లుకూడా స్వచ్ఛందంగా సేవల్లోకి వస్తున్నట్లు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం ఇందుకోసం ఒక హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేసింది. గుల్బర్గా పద్దార్‌వద్ద ఈ నంబర్లు ఏర్పాటుచేసింది. 300 మంది సైనిక బృందం సేవల్లో పాల్గొంటున్నది. మృతదేహాల్లో 21 మందిని ఇప్పటివరకూ గుర్తించారు. ఈ మేఘ విస్ఫోటనం కారణంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళుతున్న యాత్రికులు ఒక్కసారిగా వరదబారిన పడ్డారు. అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు మరింతగా గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల విషాదంతో మచైల్ మాతాదేవి యాత్రను నిలిపివేసారు.

# భారత్-పాక్ అణుయుద్ధాన్ని నేనే నివారించా..

### ట్రంప్ నోట మళ్లీ అదే పాతపాట

**అలాస్కా, ఆగస్టు 15:** తనను తాను శాంతి దూతగా ప్రమోట్ చేసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శతవిధాలా తపనపడుతున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా యుద్ధాలను తానే ఆపినట్లు పదేపదే చెప్పుకుంటున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ పాక్ యుద్ధంపై కూడా పదేపదే కామెంట్స్ చేసారు. ఇరు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే నివారించానని మీడియా ముందు చెప్పిన ట్రంప్, తాజాగా మరోసారి అదే కామెంట్ చేశారు. భారత్ పాకిస్థాన్ మధ్య సంభవించబోయే అణుయుద్ధాన్ని తానే నివారించానని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అలాస్కాలో జరగబోయే సమావేశం గురించి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. తన అధ్యక్ష పదవీకాలంలో ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రధాన యుద్ధాలు ముగిసాయని ట్రంప్ చెప్పారు. 37 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక యుద్ధం, 31ఏళ్లుగా సాగుతున్న కాంగో-రువాండా ఘర్షణతో పాటు మరో నాలుగు యుద్ధాలను కేవలం ఆపడం మాత్రమే కాదు, శాంతిని కుదిర్చినట్లు తెలిపారు. భారత్ పాకిస్థాన్ మధ్య పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా ఉండగా, ఆరు, ఏడు విమానాలు కూలాయని, ఈ క్రమంలో ఇరు దేశాలూ అణుయుద్ధానికి సిద్ధమవగా తానే ఆపినట్లు ట్రంప్ గొప్పలకు పోయారు. ట్రంప్ వాదనలను గతంలోనే భారత్ ఖండించింది. భారత్ పాకిస్థాన్ మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేదని, ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల భారత ఎయిర్ చీఫ్ మార్షల్ స్టాఫ్ అమర్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లతో పాటు మరో పెద్ద విమానాన్ని భారత్ కూల్చివేసిందని వెల్లడించారు. అయితే పాకిస్థాన్ ఈ వాదనను తిరస్కరించింది.



## పాక్‌తో అంట కాగుతున్న అమెరికా

### స్వాతంత్ర్యదినోత్సవం రోజున బంపర్ ఆఫర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌తో వాణిజ్య పరంగా మరింత ముందుకు వెళ్లాలని భావిస్తోంది. కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్‌ల రంగాలలో పాకిస్తాన్‌తో తమ సహకారాన్ని బలోపేతం చేయ డానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొంది. ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఆర్థిక సహకారంపైనా దృష్టి సారించింది. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంపిన అభినందన సందేశంలో తమ ఉద్దేశాన్ని ప్రకటిస్తూ.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అమెరికా, పాకిస్థాన్ దేశాల మధ్య నిరంతర సహకార ప్రాముఖ్యతను రూబియో తన ప్రకటనలో హైలైట్ చేశారు. ఆగస్టు 14న పాకిస్తాన్ ప్రజలు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అమెరికా తరపున నేను వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని రూబియో చెప్పారు. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు తమ అభిమతాన్ని వ్యక్తపరిచారు. కీలకమైన అంశాలలో, ముఖ్యంగా ఉగ్రవాద నిరోధం, వాణిజ్యంలో పాకిస్తాన్ అభిమతాన్ని కూడా ఆయన అంగీకరించారు. పాకిస్థాన్‌కు కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్‌లు సహా వివిధ రంగాల్లో ఆర్థిక సహకారం అందించేందుకు, కొత్త రంగాలను అన్వేషించడానికి, డైనమిక్ వ్యాపార భాగస్వామ్యాలను పెంపొందించడానికి తాము ఎదురుచూస్తున్నామని రోబియో చెప్పుకొచ్చారు. అంతేకాదు, ఇది అమెరికన్లు, పాకిస్తానీలకు సంపన్న భవిష్యత్తును రూపొందిస్తుంది అని రూబియో అన్నారు. కాగా, జూలై ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. పాకిస్థాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహకరిస్తామని, ఏదో ఒక రోజు ఇస్లామాబాద్ న్యూఢిల్లీకి చమురును విక్రయించవచ్చని ట్రంప్ చెప్పుకొచ్చారు. ప్రస్తుత రూబియో ప్రకటనకూడా దీనికి అనుగుణంగానే ఉంది.

# పిఒకేలో వరదలు: 154 మంది మృతి



**ముజఫరాబాద్, ఆగస్టు 15:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లో కుండపోత వర్షాలతు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు భారీ ప్రాణనష్టం సంభవించింది. గడచిన 24 గంటల వ్యవధిలో 154 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. అనేకమందికి గాయాలయ్యాయన్నారు. పివోకేలోని గిల్గిత్ బాల్టిస్టాన్‌లో పలుభవనాలు ధ్వంసం అయ్యాయి. ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే అధికమరణాలు సంభవించాయి. బునేర్‌జిల్లాలో 75 మంది మృతి చెందగా, మాన్సెహ్రా జిల్లాలో 17మంది బాజౌర్, బాటాగ్రామ్ జిల్లాల్లో 18 మంది చొప్పున మృతిచెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఖైబర్ ఫక్తూంఖ్వా ప్రావిన్స్‌లో పలు ప్రాంతాల్లో మేఘ విస్ఫోటనం, ఆకస్మిక వరదల ప్రభావంతో పలువురు చిన్నారులు సహా 125 మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయక బృందాలు సైన్యం స్థానికులు సహాయక చర్యలు చేపడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అనేక మంది గల్లంతైనందున మృతులసంఖ్య గణనీయంగాపెరుగుతుందని ప్రాదేశిక ఉపద్రవ పర్యవేక్షక సంస్థ అధికారి ఫైజీ తెలిపారు. అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. వాహనాలు, స్కూళ్లు, ఆరోగ్యకేంద్రాలు కొట్టుకుపోయాయి. నీలమ్ వ్యాలీ వద్ద ఉన్న పర్యాటకులను సురక్షితంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు వంతెనలు సైతం కొట్టుకునిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంకా అనేకమంది తప్పిపోయారని మరణాలసంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని ఫైజీ వెల్లడించారు.

# దుబాయ్ వ్యాపారి కిడ్నాప్‌ను ఛేదించిన కేరళ పోలీస్

**మలప్పురం, ఆగస్టు 15:** సొంత రాష్ట్రమైన కేరళకు సెలవుల కోసం వచ్చిన యూఏఈకి చెందిన భారత వ్యాపారి కిడ్నాప్ ఉదంతం సుఖాంతమైంది. ఆయన వద్ద గతంలో పనిచేసిన ఉద్యోగే ఈ కిడ్నాప్‌కు సూత్రధారి అని తేలింది. మలప్పురం, కొల్లాం పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి, కేవలం రెండు రోజుల్లోనే వ్యాపారిని సురక్షితంగా కాపాడి, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. యూఏఈలో ఫార్మసీ స్టోర్ల చైన్ నడుపుతున్న వీపీ షమీర్ (36) మంగళవారం సాయంత్రం తన బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మలప్పురంలో రాత్రి 7:45 గంటల సమయంలో కొందరు దుండగులు ఆయనను బలవంతంగా ఒక టయోటా ఇన్నోవా కారులోకి ఎక్కించుకుని అపహరించారు. ఆ తర్వాత, షమీర్ ఫోన్ నంబర్ నుంచే దుబాయ్‌లోని ఆయన బిజినెస్ పార్ట్‌నర్‌కు కిడ్నాపర్లు ఫోన్ చేశారు. షమీర్‌ను విడిచిపెట్టాలంటే రూ.1.5కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులను ఆశ్రయించవద్దని ఆయన భార్యను కూడా బెదిరించారు.


రంగంలోకి దిగిన పోలీ సులు సీసీటీవీ ఫుటేజ్, లొకేషన్ ట్రాకింగ్ ఆధా రంగా దర్యాప్తు ప్రారంభించారు. కిడ్నాపర్ల కారు ఎర్నాకుళం వైపు వెళ్లినట్టు గుర్తించారు. వారికి కారు సమకూర్చిన వారిని ప్రశ్నించడంతో కీలక సమాచారం లభించింది. ఎర్నాకుళంలో షమీర్ ఫోన్ రెండుసార్లు ఆన్ అవ్వడం దర్యాప్తులో పోలీసులకు బాగా ఉపయోగపడింది. మలప్పురం, కొల్లాం పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో నిన్న ఉదయం 11:30 గంటలకు కొల్లాం జిల్లా కురువిక్కోణంలో షమీర్‌ను గుర్తించారు. తమిళనాడుకు తరలించేందుకు కిడ్నాపర్లు ప్రయత్నిస్తుండగా ఒక కారులో ఉన్న ఆయనను పోలీసులు కాపాడారు. ఈ కిడ్నాప్‌తో సంబంధం ఉన్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారిలో సూత్రధారి పుతువీట్టిల్ షంషీర్‌తోపాటు హంషీర్, ఫయాస్, అఫ్జల్, మహమ్మద్ నైఫ్, షాహిర్ ఉన్నారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

షమీర్ వద్ద గతంలో పనిచేసిన షంషీర్ (30)ను ఉద్యోగం నుంచి తీసేయడంతో కక్షపెంచుకున్నాడు. గతంలోనే బెదిరింపులకు పాల్పడిన అతడు, పక్కా ప్లాన్‌తో ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. కిడ్నాప్ సమయంలో తనపై దాడి జరిగిందని షమీర్ చెప్పడంతో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించనున్నారు.

## బతికుండగానే ఓటరు జాబితాలో చంపేసిన ఎన్నికల అధికారులు!

**పాట్నా, ఆగస్టు 15:** బీహార్‌కు చెందిన ఒక వ్యక్తి చనిపోయినట్లు ఎన్నికల అధికారి నిర్ధారించారు. ఓటరు జాబితా నుంచి ఆయన పేరు తొలగించారు. అయితే తాను బతికే ఉన్నానంటూ ఆ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు అలాగే ఎలక్షన్ కమిషన్ (ఈసీ)కు మొరపెట్టుకున్నాడు. భోజ్‌పూర్ జిల్లా అర్రా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మింటూ కుమార్ పాస్వాన్ మరణించినట్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో బూత్ స్థాయి ఎన్నికల అధికారి నిర్ధారించారు. ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఆయన పేరు తొలగించారు. కాగా, బీహార్‌లో ఓటరు జాబితా సవరణ కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడంపై ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు మండి పడుతున్నాయి.

# విద్యార్థుల కోసం మరుగుదొడ్లు నిర్మించిన ఫ్రెంచ్ బృందం



**ఉడుపి, ఆగస్టు 15:** ఫ్రెంచ్ విద్యార్థులు భారతదేశం పట్ల తమ ఇష్టాన్ని చాటుకున్నారు. రెండు నెలల ఇంటర్న్‌షిప్ కోసం వచ్చిన వారు ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలతో మమేకమవ్వడమే కాకుండా ఇండియా పట్ల మమకారాన్ని చూపించారు. భారత్ నుంచి వెళ్లినప్పుడు ఒక జ్ఞాపకంగా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో తాము ఉన్న ఊరిలోని పాఠశాలకు అత్యవసరమైన మరుగదొడ్ల సౌకర్యాన్ని నిర్మించి కానుకగా అందజేశారు. ఫ్రాన్స్‌కు చెందిన విద్యార్థుల బృందం రెండు నెలల ఇంటర్న్‌షిప్ కోసం ఉడుపి జిల్లాలోని కన్యాణ గ్రామం కుద్లు తండాకు వచ్చింది. ఈ క్రమంలోనే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పడం, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని రోజువారీ లైఫ్‌స్టైల్‌తో కలిసిపోయారు. తాజాగా వారి ఇంటర్న్‌షిప్ పూర్తి కావచ్చింది. దీంతో ఈ ఊరికి కేవలం ఒక జ్ఞాపకంగా మాత్రమే మిగిలిపోకూడదని ఆ బృందం భావించింది. ఎప్పటికీ ఆ గ్రామ ప్రజల మనసుల్లో నిలిచిపోవాలని తాపత్రయపడింది. ఈ క్రమం లోనే పాఠశాలకు అత్యవసరమైన సదుపాయాలను కల్పించాలని నిర్ణయించుకుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయి మరుగుదొడ్ల సౌకర్యాన్ని సొంతంగా నిర్మించి పాఠశాలకు అందజేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఎల్కానీపేరుతో ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. అందులో ఫ్రెంచ్ విద్యార్థులు పిల్లలతో ఆడుతూ, పాఠాలు చెబుతూ స్నేహపూర్వకంగా మెలుగుతుండటం కనిపించింది. ఇది చూసి నెటిజన్లు ఫ్రెంచ్ విద్యార్థులపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వారి సేవాభావం, పిల్లల పట్ల చూపిన మమకారం చూసి మురిసిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపం వల్ల చదువులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, ఈ చిన్న కానుక పెద్ద మార్పు తీసుకురావచ్చని స్థానికులు భావిస్తున్నారు. సరిహద్దులు దాటే దయకు ఇదే నిదర్శనమని కొనియాడుతున్నారు.

## సంక్షిప్తంగా..

### చెన్నైలో వైభవంగా స్వాతంత్ర్యవేడుకలు



స్మారక భవనం కమిటీ సభ్యులు జె.ఎం.నాయుడు, గుడిమెట్ల చెన్నయ్య, వూరా శశికళ, ఆచార్య విస్తారి శంకరరావు తది తరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. అందరికీ మిఠాయిలు పంచారు.

**చెన్నై, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో వైభవంగా జరిగాయి. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక సేవకులు వూరా ఆంజనేయులు హాజరయ్యారు. ఎంతో మంది త్యాగానికి ప్రతీకే ఈ స్వాతంత్ర్యం అని, వారిసేవలను మనం ఎప్పటికీ మరిచిపోకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమరజీవి పొట్టి శ్రీరాములు

### దక్షిణ కొరియా 'సైన్యం'లో కలవరం



**సియోల్, ఆగస్టు 15:** దక్షిణ కొరియా సైనిక శక్తి గత ఆరేళ్లలో 20 శాతం తగ్గినట్లు అక్కడి రక్షణ శాఖతాజా నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యంత తక్కువ జననాల రేటు ఉన్న దేశంలో సైనిక సేవల నమోదు చేసుకుంటున్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోందని తెలిపింది. సైనిక సేవలందించే వారి సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టడం అధికారుల సంఖ్యలోనూ తగ్గుదలకు కారణమవుతోందని రక్షణ శాఖ వెల్లడించింది. తద్వారా కార్యకలాపాల నిర్వహణ ఇబ్బందిగా మారినట్లు అభిప్రాయపడింది. దక్షిణకొరియా సైన్యంలో చేరేందుకు కనీస వయస్సు 20 యేళ్లు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో ఈ వయసున్నవారి సంఖ్య 2019-25 మధ్యకాలంలోనే 30 శాతం తగ్గినట్లు అంచనా. 2000 సంవత్సరం మొదట్లో సైన్యం సంఖ్య 6.9 లక్షలుగా ఉండగా ప్రస్తుతం అది 4.5 లక్షలకు తగ్గింది. గడిచిన ఆరేళ్లలోనే సైన్యంలో 20 శాతం (దాదాపు 1.3లక్షలు) క్షీణత కనిపించింది. 2019లో ఈ సంఖ్య 5.63 లక్షలుగా ఉంది. అపే ఉత్తర కొరియాకు మాత్రం భారీ సైనిక శక్తి ఉంది. రక్షణ శాఖ వివరాల ప్రకారం.. 2022లో కిమ్ దాదాపు 12 లక్షల సైన్యాన్ని కలిగి ఉన్నట్లు అంచనా.

### మూడేళ్లుగా ఆస్పత్రిలోనే థాయిలాండ్ యువరాణి



**బ్యాంకాక్, ఆగస్టు 15:** థాయిలాండ్ యువరాణి బజ్రకిటియభా మూడేళ్ల కిందట ఒక్కసారిగా కుప్పకూలి అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఆ స్పత్రిలో చేర్చగా ఇప్పటికీ చికిత్స పొందుతు న్నారు. అసలు ఆమెకు ఏమైందో ఎవరికీ తెలి యదు. తాజాగా యువరాణి ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు, రాయల్ ప్యాలెస్ ప్రకటన విడుదల చేశాయి. ఆమె ఊపిరితిత్తులు, కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, వాటిని వైద్య పరికరాల సాయంతో పనిచేసేలా చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించగా బజ్రకిటియభా రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తేలిం దన్నారు. చికిత్స కొనసాగుతోందని పేర్కొ న్నారు. డిసెంబరు 2022లో ఓ కార్యక్రమంలో భాగంగా పెంపుడు శునకాలకు శిక్షణ ఇస్తోన్న సమయంలో బజ్రకిటియభా ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. దీంతో ఆమెను బ్యాంకాక్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మూడేళ్ల తర్వాత మళ్లీ హెల్త్ బులెటిన్ బయటి కొచ్చింది.

### ఆస్ట్రేలియాలో రెచ్చిపోయిన ఖలిస్థానీలు

**కాన్‌బెర్రా, ఆగస్టు 15:** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఆస్ట్రేలియాలోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకలు నిర్వహణకు సిద్ధం కాగా అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. తర్వాత తమ జెండా ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీ సులు జోక్యం చేసు కుని ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకు న్నారు.

కాగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగు తోందని, న్యూ ఢిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుం టున్నామని చెప్పారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# 11 మంది పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు...

## 19 మంది జిల్లా అధికారులకు, 367 మంది వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు... స్వచ్ఛంధ సంస్థలకు చెందిన 9 మందికి ప్రశంసా పత్రాలు...

ఏలూరు, ఆగష్టు, 15 **ప్రభాతవార్త :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో మెరుగైన పనితీరు కనబరచిన 19 మంది జిల్లా అధికారులకు, 367 వివిధ శాఖల ఉద్యోగులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరితో పాటు 11 మంది పోలీస్ సిబ్బందికి పోలీస్ సేవా పతకాలను బహూకరించారు. వివిధ 9 స్వచ్ఛంధ సేవా సంస్ధలకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు. నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. వి. సుభాష్, ఆర్ఐ జి.ఎస్.పి. పవన్ కుమార్, దెందులూరు హెడ్ కానిస్టేబుల్ ఎన్.వి.ఆర్. సత్యనారాయణ, ఏలూరు ఉమెన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ టి. కృష్ణారావు, ఏలూరు టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.వెంకటేశ్వరరావు, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ పి. చిట్టిబాబు, చింతలపూడి పోలీస్ కానిస్టేబుల్ ఎన్. సురేష్, టి. నర్సాపురం పోలీస్ కానిస్టేబుల్ ఎ. నాగబాబు లకు సేవా పతకాలను అందజేశారు. డిసిఆర్ బి హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్,డిఎస్ పి హెడ్ కానిస్టేబుల్ పి. నాగు లకు ఉత్తమ సేవాపతకాలు అందజేశారు. వీరితో పాటు పోలీస్ పిఆర్ఓ పోలీస్ పిఆర్వో జి. కేశవరావు కు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు.







**79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భీమవరం లో కలెక్టర్ చదలవాడ నాగరాణి ఏలూరులో మంత్రి పార్ధసారధి కలెక్టర్ వెట్రి సెల్వి ఎస్పీ జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు ప్రభాతవార్త :**





## భీమవరం కొత్త బస్ స్టేషన్ వేదికగా స్త్రీ శక్తి పథకం ప్రారంభం

భీమవరం ఆగష్టు 15 ప్రభాతవార్త : భీమవరం కొత్త బస్టాండ్ లో శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా ప్రజారవాణాధికారి ఎన్.వి.ఆర్. వరప్రసాద్ అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవానికి శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు గారు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి , మాజీ మంత్రివర్యులు పీతల సుజాత , తోట సీతారామలక్ష్మి , రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ,సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్త్రీ శక్తి స్కీమ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్.వి.ఆర్.వరప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలోని నాలుగు డిపోల పరిధిలో 225 బస్సులు ( పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్) కలవు ఈ బస్సుల ద్వారా సుమారు 60 వేల మంది మహిళా ప్రయాణికులు స్త్రీ శక్తి పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నివసించే బాలికలు,మహిళలు,ట్రాన్స్జెండర్స్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు.



## ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించిన నాయకర్ నరసాపురం టు మొగల్తూరు బస్సు నడిపిన ఎమ్మెల్యే

**నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం** నియోజవర్గంలో శుక్రవారం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సర్వీసును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించి ఆయనే స్వయంగా మొగల్తూరు వరకు బస్సు ను నడపారు. మధ్యమధ్యలో బస్సు ని ఆపి మహిళా ప్రయాణికున్ని ఎక్కించుకున్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలున్నింటిని ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలనదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం మైనార్టీ సలహాదారు షరీఫ్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆర్టీసీ డిపో సుబ్బన్న రెడ్డి మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.







ఏలూరులో ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించిన మంత్రి పార్ధసారథి. కలెక్టర్ వెట్రి సెల్వి ఎమ్మెల్యే బడేటి చంటి తదితరులు ఏలూరు ప్రభాత వార్త

# స్వాతంత్ర వేడుక దేశ ప్రజల అసలైన పండుగ



ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ, 'మనదేశంలో స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, ఇది సంవత్సరాల పోరాటం స్థితిస్థాపకత, స్వేచ్ఛ మరియు న్యాయం యొక్క సూత్రాలపై అచంచలమైన నమ్మకం యొక్క పరాకాష్టను సూచిస్తుందని, త్రివర్ణ పతాకంలో ఉన్న రంగులు దాని మధ్యలో ఉన్న అశోక చక్రం మనకు కొన్ని బాధ్యతలను ధర్మాలను సూచిస్తున్నాయని, వాటిని మనం నిలబెట్టేలా చూడాలని, ఈ కళాశాల కేవలం విద్యభ్యాసానికే నిలయం కాదని, బాధ్యతాయుతమైన, సమాచారం ఉన్న, మనస్సాక్షి గల పౌరులను తయారు చేస్తుందని, మీలో ప్రతి ఒక్కరూ దేశము యొక్క అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రవర్తించాలని, డిజిటల్ కనెక్టివిటీ యుగంలో సమాచారం అంతా మీ చేతి వేళ్ళ వద్ద ఉందని, హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన మరియు ఆర్థికంగా సంపన్నమైన భారతదేశాన్ని సామాజిక సమానత్వం మరియు పర్యావరణపరంగా దేశాభివృద్ధిని స్థిరపరచాలని' అన్నారు. తరువాత, ఐ క్యూ ఎ సి ఆధ్వర్యంలో న్యూస్ లెటర్ ను విడుదల చేశారు. డిగ్రీ రెండవ సంవత్సరంలో ఫస్ట్ మరియు సెకండ్ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బివి రాజు ఫౌండేషన్ వారి స్కాలర్షిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణమూర్తి, బళ్ల వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ నిమ్మల చింతారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, డాక్టర్ కె ఎస్ వి రంగారావు, కళాశాల డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీ రామకృష్ణ, మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ ప్రొఫెసర్ రంగినీడి పార్థసారథి, హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినిమిల్లి శ్రీనివాస్, బీఈడీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి శాంతి, తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తణుకులో మహిళ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

### మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, ఆగష్టు 15 ప్రభాతవార్త: ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే అయిదు హామీలను అమలు చేసినట్లు చెప్పారు. తణుకులో ఉచిత మహిళా బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక భారం అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఉద్దేశంతో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ప్రభుత్వంపై నెలకు రూ. 162 కోట్లు భారం పడుతుండగా ఏడాదికి రూ. 1942 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. ఈ పథకంలో మహిళలు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్టు పొందవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. అయితే వైసీపీ నాయకులు మాత్రం జిల్లాకే పరిమితం అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు.



ఈ పథకంలో తణుకు ఆర్టీసీ డిపో పరిధిలో మొత్తం 61 బస్సుల ద్వారా మహిళలు 16 రూట్లలో ఉచిత బస్సు ప్రయాణం పొందవచ్చని చెప్పారు. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రయాణించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4 విధానంగా దాతలు మార్గదర్శకులు కావాలి

## విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, ఆగస్టు 15 ( ప్రభాత వార్త) :రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 విధానం ద్వారా దాతలు ముందుకు వచ్చి మార్గదర్శకులుగా నిలవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కాకతీయ సంఘం, బండా పట్టాభి సంక్షేమ సంఘం సంయుక్తంగా శుక్రవారం తణుకులో ఏర్పాటు చేసిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. గత 12 ఏళ్లుగా ప్రతి ఏటా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సంఘం తరపున ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయమన్నారు. గత ఏడాది 190 మంది విద్యార్థులకు రూ. 22 లక్షలు అందజేస్తే ప్రస్తుత ఏడాది 215 మంది విద్యార్థులకు రూ. 23.95 లక్షలు అందజేస్తున్నట్లు చెప్పారు. 12 ఏళ్ల క్రితం రూ. 75 వేలతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. తణుకు ప్రాంతంలో ఉన్న ఎంతో మంది దాతలు ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న పీ4 ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి మార్గదర్శులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుల మార్గదర్శకాలతో ముందుకు సాగుదాం -ఎంపీపీ లంకా నిర్మల



చాట్రాయి, ఆగస్టు 15, ప్రభాతవార్త : ఎందరో మహనీయులు స్వాతంత్ర సమరంలో పాల్గొని ప్రాణాలర్పించారని వారికి గల దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల అన్నారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దేశభక్తి ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. చాట్రాయి భారతీయ స్టేట్ బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ దేశం పట్ల ప్రతి ఒక్కరికి గౌరవం భక్తి ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ఎన్నటికీ మరవరాదని వారి జీవన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మెలగాలని ఆయన ఉద్బోధించారు. చాట్రాయి పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి. రామకృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్ జెండా ఆవిష్కరించారు. చాట్రాయి సచివాలయంలో సర్పంచ్ దామెర ఉష, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ లంకా నిర్మల జెండా ఆవిష్కరణ చేయగా డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బూరుగుగూడెం సచివాలయంలో సర్పంచ్ దేశి రెడ్డి హైమావతి జండా ఆవిష్కరించారు. పర్వతాపురం సచివాలయంలో సర్పంచ్ మిద్దె శివాజీ, కోటపాడు లో సర్పంచ్ పరసా సత్యనారాయణ, చిన్నంపేటలో సర్పంచ్ పరసా ధనలక్ష్మి, చాట్రాయి సంఘంలో అధ్యక్షుడు తుమ్మల రాంబాబు జెండా ఆవిష్కరించారు. మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయులకు నివాళులర్పించారు.





నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ నియోజవర్గంలో పలుచోట్ల జెండా వందనం చేశారు. మొక్కలు నాటారు. ప్రభాతవార్త నరసాపురం రూరల్

# భారత్ విశ్వ విజేతగా నంబర్వన్ కావాలి - అడ్డాల వెంకటరత్నం

ప్రభాతవార్త నరసాపురం : స్థానిక స్వర్ణాంధ్ర కళాశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అడ్డాల వెంకటరత్నం, ఓ ఎస్ డి లీగల్ ఆఫీస్ ఆఫ్ ద డీజీపీ ఆంధ్ర ప్రదేశ్ మరియు లెఫ్టినెంట్ కమాండర్ సి . రోహిత్ కుమార్, సెవెన్ ఆంధ్ర నావెల్ యూనిట్ నర్సాపురం విచ్చేశారు. జాతీయ సేవా పథకం వాలంటీర్లుచే మరియు ఎన్ సి సి క్యాడెట్స్ చే గౌరవ వందనం స్వీకరించిన తరువాత అడ్డాల వెంకటరత్నం జెండా ఎగురవేసి మాట్లాడుతూ జాతీయ జెండా ఎల్లప్పుడూ రెపరెపలాడుతూ, భరతమాత ముద్దు బిడ్డలను ముందుకు నడిపిస్తూ, అవినీతి పై కదం తొక్కుతూ, రత్నగర్భ అయిన హిందు భూమి ప్రపంచ దేశాలకు తలమానికం కావాలని, యువత నైపుణ్యవంతులుకావాలని, ఆరోగ్య వంతులుగా ఉండాలని, పరిశోధకులుగా ఎదగాలని ఆ బాధ్యత అధ్యాపకులదేనని అన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలని, తమ బాధ్యత తాము నిర్వర్తించాలని అని లెఫ్టినెంట్ కమాండర్ రోహిత్ అభిప్రాయపడ్డారు ప్రతీ పౌరుడు చైతన్యవంతుడై దేశభక్తితో మెలగాలని, యువత దేశ భక్తుల జీవితచరిత్రలు చదివి మార్గదర్శకులుగా ఎన్నుకోవాలని అన్నారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సి సి లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, ముఖ్యసాతిధులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను మరియు క్యాష్ ప్రైజ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక విద్యావేత్త సరస్వతి రావు,కళాశాల



చైర్మన్ కె.వి.సత్యనారాయణ ,కళాశాల కోశాధికారి కె.త్రినాదస్వామి, కళాశాల డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సురేష్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపీచంద్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ అమలు చేసే భాగంగా మంత్రి రామానాయుడు పాలకొల్లులో మహిళలకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించారు. ప్రభాతవార్త పాలకొల్లు

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377



నరసాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బూసి విశ్వేశ్వరరావు జండా వందనం చేశారు. ప్రధాన కార్యదర్శి వెన్నా ప్రకాష్ ట్రెజరర్ పి శ్రీనివాస్ కమిటీ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయమూర్తులు విడివిడిగా జెండా వందనం చేశారు. ప్రభాతవార్త నరసాపురం



## శాకాంబరీ అలంకరణలో నుకాలమ్మ అమ్మవారి దర్శనం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారు వివిధ రకాల పండ్ల అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్య నారాయణ మాట్లాడుతూ అమ్మవారి వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ,ఆలయ అభివృద్ధికి స్వర్గీయ రొంగల దేవుడు జ్ఞాపకార్థం రొంగల సత్యనారాయణ, మణిర్మయి దంపతులు,రొంగల వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు (నర్సీపట్నం) రూ.25,225లు సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రొంగల నాగేశ్వరరావు,పోలుపర్తి రాము,చిట్లూరి సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా నాలుగోసారి ఉత్తమ సేవ అవార్డు
### పోడూరు తహసీల్దార్ ఘనత



పోడూరు, ఆగస్టు 15: ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలందిస్తూ, సామాజిక సేవలోనూ ముందుండే పోడూరు తహసీల్దార్ సయ్యద్ మోలానా ఫాజిల్ వరుసగా నాలుగోసారి ఉత్తమ సేవఅవార్డుతో సత్కరించబడ్డారు. ఈ అవార్డును శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నందు గౌరవ మంత్రి డా.నిమ్మల రామానాయుడు మరియు జిల్లా కలెక్టర్ సి.హెచ్. నాగరాణి బహూకరించారు.రెడ్ క్రాస్ సొసైటీకి రూ.2 లక్షల విరాళాలు సేకరించడం, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం ఈ గుర్తింపుకు ప్రధాన కారణాలు.గతంలో నర్సాపురం తహసీల్దారుగా 2 సార్లు, ఎ.ఎస్ ఆర్. జిల్లా, వి.ఆర్ పురం తహసీల్దారుగా మొదటి సారి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ గౌరవం నాది మాత్రమే కాదు, నా సిబ్బంది, అధికారులు, వీఆర్వోలు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రుల సహకారం ఫలితం అని ఆయన పేర్కొన్నారు.

## దివ్యాంగుల కోసం హృదయపూర్వక సహాయం -పరకాల ట్రస్ట్
### భవిత కేంద్ర విద్యార్థులకు ప్రింటర్, ఉయ్యాలు అందజేత

పోడూరు,ఆగస్టు15,ప్రభాతవార్త: దివ్యాంగుల అండగా నిలవడం ప్రతి మనిషి కర్తవ్యమని పరకాల ట్రస్ట్ చైర్మన్ సూర్యమోహన్ అన్నారు. పోడూరు గ్రామంలో శుక్రవారం భవిత కేంద్ర విద్యార్థులకు ప్రింటర్, ఉయ్యాలు అందజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ కార్యదర్శి పరకాల రమేష్ బాబు, రచయిత్రి, విశ్రాంతి అధ్యాపకురాలు పరకాల అనురాధ దంపతుల మనవళ్లు పరకాల రేయాన్స్, పరకాల రిడాన్స్ అమెరికాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు 500 డాలర్లు విరాళంగా అందజేశారని తెలిపారు. ఆ మొత్తాన్ని రూ. 50,000 తో పోడూరులోని భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగులకు ప్రింటర్, రంగులరాట్నం ఉయ్యాలు అందజేశారు. ఈ సహాయం చేయడం తమకు ఆత్మసంతృప్తి కలిగించిందని సూర్యమోహన్ పేర్కొన్నారు. కవిటం గ్రామం నందు ఉన్న



పరకాల ట్రస్ట్ కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైద్యులు పోడూరి కృష్ణమూర్తి, ఎస్‌బీఐ మేనేజర్ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. కళ్యాణి, ఎమ్. పార్వతి మరియు పరకాల ట్రస్ట్ సభ్యురాలు పరకాల అనురాధ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని ప్రారంభించాలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: నూజివీడు మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో పర్యటించారు.ఎంఆర్ అప్పారావు కాలనీలో రూ. 80 లక్షల వ్యయంతో తాను ఎమ్మెల్యేగా ఉండగా వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు కూడా పూర్తయి సంవత్సరమైనా, ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎం. ఆర్. అప్పారావు కాలనీలోని ప్రజలు వైద్యం కోసం ఎన్నో ప్రయాసలు పడుతున్నామని కాలనీలో నిర్మించి ఉన్న ఆయుష్మాన్ భారత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నారు. కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద్దాలు సైతం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి పగలకొట్టారని,ఆరోగ్య కేంద్రం ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలు అలుముకుని పురుగు పుట్ట వస్తున్నాయని స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కు వివరించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వంద



పడకలతో ఉండగా మరో 220 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి 22 కోట్లు శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేశామని దానిని జిల్లా ఆస్పత్రిగా ప్రకటించాలని,డాక్టర్లను కూడా నియమించాలని అదేవిధంగా ఎంఆర్ అప్పారావు కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు.త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి సమాచారం మొత్తం తీసుకెళ్తామనీ తెలియజేశారు. పట్టణంలోని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు శీలం రాము, ఎస్.కె రజియా బేగం,నాయకులు ఎస్కే మస్తాన్, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

మొగల్తూరు ఆగస్టు 15/(ప్రభాతవార్త) మొగల్తూరు మండలంలోని పలుచోట్ల 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, పిఎసిసి సొసైటీ కార్యాలయం నందు నూతనంగా చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన నిప్పులేటి తారక రామారావు, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ అందే సూర్య వతి భుజంగరావు, విద్యుత్ శాఖ కార్యాలయం నందు జూనియర్ ఇంజనీర్ బి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా



నిర్వహించారు, అనంతరం , స్వతంత్ర సమరంలో పలువురు ప్రాణత్యాగాల వల్ల స్వతంత్రం వచ్చిందని పలువురు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ లడ్డూలు బిస్కెట్లు పంపిణీ చేశారు

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

మొగల్తూరు ఆగస్టు 15 (ప్రభాతవార్త) పాతకాలం సెంటర్ నందు 79వ స్వతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి , మైనార్టీ వ్యవహారాల శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎం షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడు దేశం కోసం పనిచేయాలని, స్వతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు ధనమాన ప్రాణ త్యాగాలు చేయడం వల్లే మనకు స్వతంత్రం వచ్చిందని, ప్రతి కుటుంబం నుండి ఒక్కరినైనా దేశానికి ఉపయోగపడే వ్యక్తిగా మనం తయారు చేయాలని ఆయన తెలియజేశారు, వారితో పాటుగా టిడిపి నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, టిడిపి



మొగల్తూరు మండలాధ్యక్షులు గుబ్బల నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొల్ల నారాయణ విటల్ (చంటి) కత్తి మండ ముత్యాలరావు, డొల్ల రత్నం రాజు, కొల్లాటి భోగరాజు, వెలిది పుల్లారావు, మోకా ఏడుకొండలు, విద్యార్థిని విద్యార్థులు టిడిపి నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ధనలక్ష్మి అలంకరణలో మార్టేరు పోలేరమ్మ తల్లి,



పెనుమంట్ర– ప్రభాతవార్త మండలంలోని మార్టేరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఈ అలంకరణ దగ్గరుండి ఏర్పాట్లు అన్ని చూసుకున్నారు. భక్తుల అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు అమ్మవారికి దూప దీపాలు,నైవేద్యాలు పెంచడం జరిగింది.



నరసాపురం శాఖ గ్రంధాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కానిస్టేబుల్సా ఎన్నికైన వారిని సత్కరించారు. లైబ్రేరియన్ కుమారి నేతృత్వం వహించారు. ప్రభాతవార్త నరసాపురం

## ఆగిరిపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆగిరిపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సెంటర్లోని గాంధీ బొమ్మ వద్ద గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి మువ్వన్నెలజెండా ఎగురవేశారు.సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం జెండావందనం అనంతరం మాట్లాడుతూ, "విభిన్న సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశం. భిన్నత్వంలో ఏకత్వమే మన బలం, జాతీయ సమైక్యతే మన శక్తి" అని పేర్కొన్నారు. స్వాతంత్రసమరయోధులను స్మరించారు. కార్యక్రమంలో మడుపల్లి గోపాల్, వై. నారసింహ, ప్రసాద్, శీలం సాంబశివరావు, వై. ప్రణీత్, మడుపల్లి శివరామమూర్తి, వై. శివరాం, పాతూరు రవి, సర్పంచి లక్ష్మీ విక్టర్ బాబు, వై. రవేష్, విశ్రాంత ఉపాధ్యాయులు జూలూరు చంద్రమౌళీశ్వరరావు, రవి, వై. రాంబాబు, టీవీఎస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గార్మెంట్స్ పై లేస్ అల్లికలను పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు. కలెక్టర్ నాగరాణి



నరసాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కే రంగా ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. గౌరవ అధ్యక్షులు తిరుమాని నాగమల్లేశ్వరరావు సీనియర్ జర్నలిస్టులు సిహెచ్ వెంకటేశ్వరరావు సూరిబాబు గోటేటి చిన్నారావు మురళి తదితరులు పాల్గొన్నారు. నరసాపురం ప్రభాతవార్త

## పారి జాత గిరి లో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలుభక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రత విధానమును వివరిస్తూ విశ్వక్సేన ఆరాధన, కలశ పూజ, వ్రత కథ మొదలగు వైదిక కార్యక్రమము లు అందరి చేత జరిపింప చేశారు.

## ఉత్తమ ఎంపీడీవో గా సిహెచ్ త్రిశూలపాణ ఎంపిక

మొగల్తూరుఆగస్టు 15 ( ప్రభాతవార్త) ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి ఉత్తమ ఎంపీడీవో గా ఎంపికైన సందర్భంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల చేతుల మీదుగా జిల్లా కేంద్రం భీమవరంలో అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు. ఉత్తమ సేవ అవార్డు అందుకున్న మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి కీ, మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్, మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు, మొగల్తూరు ఎంపీపీ అందే సూర్యవతి భుజంగరావు, జడ్పిటిసి తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, వైస్ ఎంపీపీ 2 కౌరు సీతామహాలక్ష్మి సుబ్రమణ్యం, మండల విద్యాశాఖ అధికారి 2 ఉన్నమట్ల శామ్యూల్ జాన్, వెలుగు ఏపీఎం ప్రభుదాసు, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎన్ఎస్హెచ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏ.ఈ. ఏ వెంకటేశ్వరరావు, సిబ్బంది మౌనిక శ్రీనివాసరావు, ఎంపీటీసీలు సర్పంచులు, మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులు గ్రామ కార్యదర్శులు



పంచాయతీ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## పెనుగొండలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
### స్వతంత్ర వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు పితాని సత్యనారాయణ

పెనుగొండ ఆగస్టు 15 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ నక్క శ్యామల సోనీ ఆధ్వర్యంలో, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పాల్గొనగా సర్పంచ్ శ్యామల సోనీ శాస్త్రి జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు. తదనంతరం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, జనసేన, టిడిపి నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆగిరిపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని ఆగిరిపల్లి ఎంపీపీ గోళ్ళ అనూష అన్నారు. ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భార్గవి, కార్యాలయ సిబ్బంది, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ చౌటుపల్లి లక్ష్మి జెండా ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్‌లో ఆటో మరియు టాటా మ్యాజిక్ యూనియన్ వద్ద ఏఎస్ఐ నాయక జెండా ఆవిష్కరించారు. స్థానిక వేద శాస్త్ర పాఠశాలలో కార్యదర్శి సూరి శర్మ ప్రత్యేక ఆవిష్కరణ చేశారు. ఏం స్కూల్ , హ్యాపీ వ్యాలీస్కూల్ తదితర ప్రైవేట్ ప్రభుత్వపాఠశాలలోప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల కన్వీనర్ సంగా రంగారావు ఆధ్వర్యంలో త్రిరంగ ర్యాలీ గ్రామపురి వీధుల్లో నిర్వహించారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాపా

నూజివీడు, ఆగస్టు15 ప్రభాతవార్త: నూజివీడు మండలం ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వంగేటి ప్రతాప్ గత నెల 21వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబానికి నియోజకవర్గం నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్, రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు శుక్రవారం ఆర్థిక సహాయం అందచేసారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ప్రతాప్ భార్య, ముగ్గురు పిల్లలకు రూ. 50 వేలు నగదు అందచేసారు. ప్రతాప్ కుటుంబం పరిస్థితి మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకు వెళ్ళి పిల్లలను హాస్టల్ లో చర్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతాప్ కుటుంబాన్ని అన్నివేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలగర శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం, ఆగస్టు 15:–79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మీరా స్మారక గ్రంథాలయంల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకను నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయం కమిటీ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు కమిటీ సభ్యులు తాడి నాగభూషణం పున్నమి అప్పలనాయుడు కోడి లక్ష్మణ్ నోములకొండ బూడిద జోగేశ్వరరావు పొన్నాడ మల్లేష్ వాస రామలింగం పాలపర్తి లక్ష్మీనారాయణ మరియు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జండా వందనం.





నరసాపురంలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మునిసిపల్ చైర్మన్ వెంకటరమణ పెండ్ర వీరన్న చాగంటి సత్యనారాయణ తదితరులు. నరసాపురం ప్రభాతవార్త

## జంగారెడ్డిగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణం మండలంలోని అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, సేవా సంస్థలు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాల ఆవిష్కరణలు జరిగాయి. ఆర్డీఓ కార్యాలయం దగ్గర ఆర్డీఓ ఎంవి రమణ, డిఎస్పి కార్యాలయం దగ్గర డిఎస్పి రవిచంద్ర,తహసిల్దార్ కార్యాలయం దగ్గర తహసిల్దార్ స్లీవా జోజి,మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,ఎం.ఎన్.ఎం హాస్పటల్ దగ్గర సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల,స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షులు,సమయ మంత్రి రాధాకృష్ణమూర్తి,కోర్టు ప్రాంగణం నందు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు,పట్టణ టిడిపి కార్యాలయం వద్ద అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతీయ నాయకులు చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోటరీ కమ్యూనిటీ హాల్ వద్ద రోటరీ



అధ్యక్షులు పెనుమర్తి సురేష్ బాబు, శ్రీనివాసపురం హై స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శేషు పాల్గొన్నారు. జేపీ సెంటర్ లో జెపి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పతాక ఆవిష్కరణలో పట్టణ ప్రముఖులు మల్లాది సీతారామారావు పాల్గొని జెండాను ఎగరవేశారు. పలు బ్యాంకులు వద్ద కూడా జాతీయ పతాకావిష్కరణలు జరిగాయి.



# జాతీయ జెండా ఆవిష్కరణ

**జాతీయ జెండాను** ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందన కార్యక్రమంలో అల్లు అరవింద్, సాయి ధరమ్ తేజ్, సుస్మిత, మెగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు.ప్రతి భారతీయుడికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన పూర్వీకులు సాధించిన ఈ విలువైన స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకుందాం. ఈ స్వేచ్ఛ మన ప్రతిభ, అభివృద్ధికి బలాన్ని ఇచ్చి, మన దేశం ఎప్పటికీ ముందుకు సాగడానికి దోహదం చేయాలి. జై హింద్ .

# సైమా 2025 గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో అల్లు అరవింద్


**సైమా** సక్సెస్ ఫుల్ గా 13వ ఎడిషన్‌కి చేరుకోవడం చాలా ఆనందంగా వుంది. నేషనల్ అవార్డ్ విన్నర్స్‌ని సైమా సత్కరించడం అభినందనీయం: సైమా 2025 గ్రాండ్ ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మక సైమా 2025 (సైబా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) అవార్డ్స్ వేడుక సెప్టెంబరు 5, 6 తేదీల్లో దుబాయ్‌లో అంగరంగవైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు సంబంధించిన ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో గ్రాండ్ గా జరిగింది.ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్ విజేతలైన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి(భగవంత్ కేసరి), దర్శకుడు సాయి రాజేష్, సింగర్ రోహిత్ (బేబీ) దర్శకుడు ప్రశాంత్ వర్మ, విజువల్ ఎఫెక్ట్స్ వెంకట్ (హనుమాన్)లని సైమా ఘనంగా సత్కరించింది. ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ,అందరికీ ధన్యవాదాలు. విష్ణు, బృందాకి కంగ్రాజులేషన్స్ .12 ఏళ్లగా ఈ వేడుకని విజయవంతంగా నిర్వహిస్తూ ఇప్పుడు 13వ ఎడిషన్‌కి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు పరిశ్రమకు ఏడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఇండస్ట్రీ స్పందించక ముందే సైమా వారు స్పందించి వారందరినీ ఒక స్టేజి మీద తీసుకొచ్చి సత్కరించాలని అనుకోవడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా నేషనల్ అవార్డు విజేతలు అందరికీ అభినందనలు. నిజంగా దీన్ని ఒక పండగ లాగా జరుపుకోవాలి. సైమా దీన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి మరోసారి కంగ్రాచ్యులేషన్స్. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. భగవత్ కేసరి నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిలిం. సినిమాకి జాతి స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. సైమా విష్ణుతో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. నాఫస్ట్ మూవీ పటాస్ సినిమాకి ఆయన అవార్డు ఇవ్వడం ఇప్పటికీమర్చిపోలేను. ఆ ఫస్ట్ అవార్డు నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లాస్ట్ ఇయర్ భగవంత్ కేసరి




సినిమాకి బెస్ట్ ఫిల్మ్ కేటగిరీలో అవార్డు తీసుకున్నాను.. ఇది కేవలం అవార్డులు వేడుకే కాదు నాలుగు భాషల సినీ టాలెంట్ ని కనెక్ట్ చేస్తుంది. డిఫరెంట్ టాలెంట్స్ అన్నీ ఒక వేదిక మీద కలవడం చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. చాలా అద్భుతంగా ఈవెంట్ ని సెలబ్రేట్ చేస్తారు. ఈ ఏడాది కూడా అద్భుతంగా జరగబోతుంది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్స్ విజేతలందరికీ అభినందనలు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని. సినిమాపై అంత నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత ఇది తొలి సత్కారం. అందరూ నేషనల్ విన్నర్స్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా విష్ణుకి బృందాకి సైమాకి ధన్యవాదాలు. అవార్డు వచ్చిన వారికే కాదు సినిమా కోసం పని చేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నాను. సైమా టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకునే చాలా గొప్ప వేదిక. ఎన్నో గొప్ప సినిమాలు రావడానికి కారణం అవుతున్నందుకు ఈవెంట్ ని ఇంత బాగా ఆర్గనైజ్ చేస్తున్నందుకు బృందా కి విష్ణుకి కంగ్రాజులేషన్స్.

నాకు సౌత్ ఇండియాలో ఉన్న దాదాపు 80 కోలాబరేషన్స్ సైమా వేడుక ద్వారానే వచ్చాయి. సైమా ప్రతి ఏడాది గొప్పగా ముందుకు వెళుతుంది.. అలా అందరికీ తెలిసిన ప్రెస్టీజియస్ అవార్డ్స్‌లో సైమా ముందుంటుంది అది మన తెలుగు రాష్ట్రాల్లో పుట్టడం మనందరికీ ఆనందదాయకం. వేడుకలో పాలుపంచుకోవడం గర్వంగా భావిస్తున్నాను బృందాకి విష్ణుకి కంగ్రాజులేషన్స్ వేడుకల కోసం ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. సౌత్ ఇండియన్ టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది అవార్డు వేడుక మాత్రమే కాదు సెలబ్రేషన్స్ ఆఫ్ కల్చర్. ఈ ఏడాది నేను పెర్ఫార్మ్ చేస్తున్నాను. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ, చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాము. దుబాయ్‌లో సినిమాని సెలెబ్రేట్ చేయడం మోస్ట్ ఎక్సైటింగ్ థింగ్. హీరోయిన్ మంచు లక్ష్మీమాట్లాడుతూ,అందరికి నమస్కారం. సైమా13వ ఎడిషన్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. విష్ణు, బృందాకి కంగ్రాచ్యులేషన్స్. సైమా చైర్ పర్సన్ బృందా మాట్లాడుతూ అందరికి నమస్కారం. మరో రీయూనియన్ కి సైనా సిద్ధమైంది. 13 ఏళ్లంటే లాంగ్ జర్నీ. చాలా బ్యూటిఫుల్ మెమోరీస్ మైల్ స్టోన్స్ ఉన్నాయిసైమా ప్రతి ఏడాది ఇంకా అద్భుతంగా ముందుకుకొనసాగుతోంది. మమ్మల్ని గొప్పగా బిలీవ్ చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సైమా కేవలం అవార్డు వేడుక కాదు. టాలెంట్ ని కల్చర్ ని సెలబ్రేట్ చేసుకునే గ్లోబల్ స్టేజ్. ప్రతి ఏడాది మేము కొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేస్తున్నాము. 13వ ఎడిషన్‌కి చేరుకోవడం చాలా ఆనందంగా ఉంది.

# "శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా"




'అభయ్ చరణ్ ఫౌండేషన్' ,'శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్స్' సంయుక్తంగా ఒక చారిత్రక మహాకావ్యాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను తాజాగా అనౌన్స్ చేశారు. "శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబ్బా" పేరుతో అనిల్ వ్యాస్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుండగా, కథ, స్క్రీన్ ప్లే , దర్శకత్వం ముకుంద్ పాండే వహిస్తున్నారు.

ఇస్కాన్-ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ జితామిత్ర ప్రభు శ్రీ ఆశీస్సులతో ఈ నవ్య కావ్యం రూపొందుతోంది. ఇది 1112వ శతాబ్దాల నాటి 'మహోబ్బా సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చూపించాబోతుంది. చలన చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక యుద్ధవీరుడి పాత్రలో చూపించబోయే సినిమా ఇది. 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబ్బా ఒక పాన్‌వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోంది. ప్రపంచస్థాయి టెక్నీషియన్లతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుంది. ఈ ప్రకటనలో టైటిల్, నిర్మాణ సంస్థలు, మరియు క్రియేటివ్ టీమ్ వివరాలు వెల్లడించారు. నటీనటులు, సాంకేతిక బృందం, ఇతర వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.

శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబా వివరాలు

నిర్మాణ సంస్థలు: అభయ్ చరణ్ ఫౌండేషన్, శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్,
నిర్మాణ నిర్వహణ: అనిల్ వ్యాస్‌కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ముకుంద్ పాండే ఆశీస్సులు: జితామిత్ర ప్రభు శ్రీ (ఇస్కాన్ – ఢిల్లీ)

సినిమా నేపథ్యం: 1112వ శతాబ్దాల నాటి మహోబా సాంస్కృతిక వైభవం ,శ్రీ కృష్ణుడి పాత్ర .

# 'భీమవరం టాకీస్ 'లో15 చిత్రాలు విడుదల

**అంగరంగ వైభవంగా** అతిరథమహారథుల సమక్షంలో భీమవరం టాకీస్ 15 చిత్రాలు ప్రారంభం

కిక్కిరిసిన సారధి స్టూడియోస్

వెల్లువెత్తిన అభినందనలు

భీమవరం టాకీస్ పతాకంపై ఇప్పటికే 114 చిత్రాలను నిర్మించి ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ లోని సారధి స్టూడి యోలో కిక్కిరిసినసినీ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరథ ^మహారథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మురళీమోహన్, రేలంగి నరసింహారావు, సుమన్, శ్రీకాంత్, జె.డి.చక్రవర్తి, తనికెళ్ళ భరణి, 30 ఇయర్స్ పృథ్వి, అజయ్ ఘోష్,సి.కళ్యాణ్, తమ్మా రెడ్డిభరద్వాజ, తుమ్మల ప్రసన్నకుమార్, చదలవాడ శ్రీనివాసరావు, భరత్ భూషణ్, వల్లూరిపల్లి రమేష్ బాబు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, కె.ఎల్.స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్, గజల్ శ్రీనివాస్, చీకటి ప్రవీణ్, ఇమ్మడి రమేష్, వంశీ రామరాజు, కె.ధర్మారావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ తదితర దిగ్గజాలు హాజరై రామసత్యనారాయణను అభినందించారు.

15 చిత్రాలదర్శకుల వివరాలు!..

1) జస్టిస్ ధర్మ: (యండమూరి వీరేంద్రనాథ్), 2) నాగపంచమి :(ఓం సాయిప్రకాష్)

3) నా పేరు పవన్ కల్యాణ్ : (జె.కె.భారవి), 4) టాపర్:(ఉదయ్ భాస్కర్), 5) కె.పి.హెచ్.బి. కాలని : (తల్లాడ సాయికృష్ణ), 6) పోలీస్ సింహం : (సంగకుమార్), 7) అవంతిక 2 (శ్రీరాజ్ బళ్ళా), 8) యండమూరి కథలు: (రవి బసర),9) బి.సి.(బ్లాక్ కమాండో): (మోహన్ కాంత్), 10) హానీ కిడ్స్ (హర్ష) 11) సావాసం, (ఏకరి సత్యనారాయణ)12) డార్క్ స్టోరీస్:(కృష్ణ కార్తీక్),13) మనల్ని ఎవడ్రా ఆపేది (బి.శ్రీనివాసరావు),14) ది ఫైనల్ కాల్: (ప్రణయ్ రాజ్ వంగరి),15) అవతారం: (డా: సతీష్) ఈ 15 చిత్రాలకు 15 కెమెరాలతో క్లాప్, స్విచ్చాన్, గౌరవ దర్శకత్వం చేయించడం విశేషం. తెలుగు సినిమాకు ప్రపంచరికార్డు సాధించేలా ఒకేసారి 15 చిత్రాలు మొదలు పెట్టిన రామసత్యనారాయణను అతిథులంతా అభినందించారు. 2025, ఆగస్టు 15న కొబ్బరికాయలు కొట్టిన ఈ 15 చిత్రాలకు 2026 ఆగస్టు 15కి పూర్తి చేసి గుమ్మడికాయలు కొట్టేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నామని రామసత్యనారాయణ పేర్కొన్నారు. ఈ 15 చిత్రాలకు రీలిస్టూడియోను 25 డిస్కౌంట్ తో ఇస్తున్నందుకు కొంతంకు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా పేరొందిన 9 సంస్థలు ఈ ప్రారంభోత్సవాన్ని వరల్డ్ రికార్డ్ బుక్స్ లో నమోదు చేశాయి. ఒకేరోజు మొదలై ప్రపంచ రికార్డ్స్ లో నమోదైన ఈ 15 చిత్రాలకు సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ అప్పాజీ పి.ఆర్.ఓ. కావడం విశేషం!!

# వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో కొత్త చిత్రం ప్రారంభం


**సినీ ప్రియులంతా** ఎంతగానో ఎదురుచూస్తున్న వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో చిత్రానికి మొదటి అడుగు పడిందివిక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో చిత్రం కోసం తెలుగు సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ఇద్దరు ప్రసిద్ధులు ఎట్టకేలకు కొత్త సినిమా కోసం చేతులు కలిపారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభించబడింది. దీంతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచే చిత్రానికి తొలి అడుగు పడింది.సినీ వర్గాలతో పాటు, ప్రేక్షకులలో కూడా వెంకటేష్‌త్రివిక్రమ్ కలయికలో సినిమా పట్ల ఎంతో ఆసక్తి ఉంది. త్రివిక్రమ్ యొక్క ప్రత్యేకమైన కథా శైలి ద్వారా రూపుదిద్దుకున్న పాత్రలో వెంకటేష్ ను చూడటం ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. స్వచ్ఛమైన వినోదం, లోతైన భావోద్వేగాలతో నిండిన కుటుంబ కథా చిత్రాలను అందించడంలో త్రివిక్రమ్ పేరుగాంచారు. ఇప్పుడు త్రివిక్రమ్ మరో ఆకర్షణీయమైన, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు.సుప్రసిద్ధ హారిక హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేయడం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇది అరుదైన, మాయాజాల కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతున్నాయి. త్రివిక్రమ్ శైలి కథలో వెంకటేష్ ను వెండితెరపై చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు .



# హిందీ రైట్స్ సొంతం చేసుకున్న 'మిరాయ్'

**సూపర్ హీరో** తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్ హిందీ రైట్స్ సొంతం చేసుకున్న బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్

హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్‌లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న మిరాయ్ ఈ సంవత్సరం బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌లలో ఒకటిగా మారనుంది.ఉత్సాహాన్ని మరింత పెంచుతూ బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్ లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. మిరాయ్ నార్త్ లో మ్యాసివ్ గా రిలీజ్ కానుంది. బాహుబలి, దేవర వంటి తెలుగు బ్లాక్‌బస్టర్‌లతో ధర్మ ప్రొడక్షన్స్ కు సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డ్ వుంది. ఈ కొలాబరేషన్ మిరాయ్ పై మరింత ఎక్సయిట్మెంట్ పెంచింది. ఈ చిత్రం గ్లింప్స్, టీజర్‌కు నేషనల్ వైడ్ గా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి సింగిల్ వైబ్ ఉంది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. మిరాయ్‌లో మనోజ్ మంచు విలన్‌గా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ 2డి , 3డి ఫార్మాట్‌లలో ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇది ట్రూ పాన్‌ఇండియన్ విజువల్ వండర్‌గా ఉండబోతుంది. తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, శ్రియశరణ్, జయరామ్, జగపతి బాబు.






# ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు

**మాహిష్మతి ప్రొడక్షన్స్** బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శకనిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులుయువతను ఆకట్టుకునేలా ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు కథ. పార్వతి దేవదాసుల ప్రేమ కథకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈసారి ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు టైటిల్ తో ఓ విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శక నిర్మాత గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సిద్దార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా రాశి సింగ్ హీరోయిన్ గా నటించారు. రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత ఇతర కీలక పాత్రలు పోషించారు.

రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది.

ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీ. యువతను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు దర్శకనిర్మాత తోట రామకృష్ణ తెలియజేశారు. సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ తో పాటు సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యం అందించారు.

చిత్రం : ఒక పార్వతి ఇద్దరు దేవదాసుల.

నటీ నటులు : సిద్దార్థ్ మీనన్, దిలీప్, రాశి సింగ్, రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత. బ్యానర్ : మాహిష్మతి ప్రొడక్షన్స్
రచన, దర్శకత్వం, నిర్మాత : తోట రామకృష్ణ
మ్యూజిక్ డైరెక్టర్ : మోహిత్ రహమానియాక్
సినిమాటోగ్రాఫర్ : శ్రీనివాసరాజు,
ఎడిటర్ : గన్, గీత రచయితలు : చంద్ర బోస్ (ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్), సుద్దాల అశోక్ తేజ, భాస్కర భట్ల,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : శరత్ వర్మ,
పిఆర్ఓ : బిరి (గణేష్, కుమార్) తదితరులు.

# బివిసి బ్యానర్లపై 'మటన్‌సూప్' విడుదల

**రామకృష్ణ వట్టికూటి** సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు(బివిసి) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తున్న 'మటన్ సూప్'టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మటన్ సూప్' విట్‌నెస్ ది రియల్ క్రైమ్ ట్యాగ్ లైన్. మల్లికార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత కె.ఎస్.రామారావు విడుదల చేశారు.ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న ఈ నూతన సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నిర్మాత కె.ఎస్.రామారావు మాట్లాడుతూ,పర్వతనేని రాంబాబు సారథ్యంలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రామచంద్ర వట్టికూటి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం 'మటన్ సూప్'. టైటిల్ పోస్టర్ బాగుంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.చిత్ర నిర్మాత మల్లికార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ,మా మటన్ సూప్ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన లెజెండరీ ప్రొడ్యూసర్ కె.ఎస్.రామారావుకి ధన్యవాదాలు. మా టీం అందరికీ ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే మేం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. మంచి చిత్రంతో రాబోతోన్న మా అందరినీ ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. హీరో రమణ్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ రామచంద్ర మంచి కథతో 'మటన సూప్' తెరకెక్కిస్తున్నారు. మా టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్ అద్భుతంగా వచ్చింది. సినిమా అద్భుతంగా వస్తోంది. పగలు రాత్రి అన్న తేడా లేకుండా మేం అంతా కష్టపడుతున్నాం. మేం తీస్తున్న ఈ మంచి చిత్రాన్ని అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ,రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై పర్వతనేని రాంబాబు సారథ్యంలో నేను తెరకెక్కిస్తున్న చిత్రం 'మటన సూప్'. నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ,రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా చేసుకుని మటన్ సూప్ సినిమాను రూపొందించాం. త్వరలోనే విడుదల చేసేలా సన్నాహాలు చేస్తున్నాం. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు, నిర్మాత అరుణ్ చంద్ర వట్టికూటి, లైన్ ప్రొడ్యూసర్ కొమ్మా రామ కృష్ణ, ఎడిటర్ లోకేష్ కడలి, నటుడు గోవింద్ రాజ్ నీరుడి తదితరులు పాల్గొని కె.ఎస్. రామారావుగారికి ధన్యవాదాలుతెలియజేశారు. నటీనటులు: రమణ్, వర్ష విశ్వనాథ్, జెమినీ సురేష్, గోవింద్ శ్రీనివాస్, శివరాజ్, ఎస్ఆర్‌కే, చరణ్, కిరణ్, గోపాల్ మహర్షి, సునీత మనోహర్, మాస్టర్ విహార్ తదితరులు.



# నల్లనయ్యకు నైవేద్యం



## తియ్యటి అటుకులు

**కావలిసినవి :** అటుకులు- రెండు కప్పులు, కొబ్బరిపాలు- రెండు కప్పులు, పంచదార- కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసి కలియతిప్పి కొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరుచల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

## కేసరి..

**కావలసినవి :** అటుకులు, చక్కెర-కప్పు చొప్పున, నెయ్యి-అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియ బెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే.. కేసరి సిద్ధం.



## మోదకం

**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, నెయ్యి- కప్పు, బెల్లం- పావు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మస్-అర కప్పు, నచ్చిన ఫుడ్ కలర్ -కొద్దిగా



**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిలో నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకులు పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్ కలర్ వేసికలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

# మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు



'కృష్ణ' అన్న పేరు పరమ పవిత్రమైంది. అతి విశిష్టమైంది. కృష్ణ అన్న పదంలోని 'క' కారం బ్రహ్మ వాచకం. 'ఋ'కారం విష్ణు వాచకం, 'ష'కారం శివ వాచకం. 'ణ' కారం ధర్మవాచకం. ఆ పేరులో సకల దేవతలూ నిక్షిప్తమై ఉన్నారు. ఒక్క కృష్ణ నామస్మరణం సర్వదేవతా ప్రార్థనా పుణ్య ప్రసాదితమై, ధర్మమార్గ ప్రబోధితమై, సకల పాపహరణమై నిలిచి, తలచిన వారికి ముక్తిని ప్రసాదిస్తుంది.

కృతయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో యజ్ఞం వల్ల, ద్వాపరయుగంలో పూజలు, వ్రతాల వల్ల పొందే ఫలితాలన్నీ కలియుగంలో కేవలం హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అన్న నామమంత్ర స్మరణతో పొందగలుగుతారు. దీన్ని స్వయంగా బ్రహ్మదేవుడు నారదుడికి వివరించాడని పురాణ వచనం. మహావిష్ణువు మహోన్నత అవతారమైన శ్రీకృష్ణుడు... అసంఖ్యాక రాక్షసుల అరాచకాలను భరించలేక, ఆ దుష్టుల భారాన్ని మోయలేక, శరణు కోరిన భూదేవి కోరికను మన్నించాడు. భూమిపై అవతరించాడు. శ్రీముఖ నామ సంవత్సరం, శ్రావణమాసం, బహుళ అష్టమి తిథి. రోహిణీ నక్షత్రం, వృషభ లగ్నంలో అత్యంత శుభ ముహూర్తాన జన్మించాడు. కంసుడి బారినపడకుండా వాసుదేవుణ్ణి గోకులంలో దించాడు వసుదేవుడు. అక్కడ పూతన, శకటాసుర, వృత్రాసుర, ధేనుకాసుర, బకాసురాది ఎందరో రాక్షసులను బాల్యంలోనే సంహరించాడు మాధవుడు. బాలకృష్ణుడిగా, చిలిపి కృష్ణుడిగా, రాధాకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. శ్రీకృష్ణ లీలలంటే ఇష్టపడని వాళ్లు. కానీ ఆ లీలలు వివరించే కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జ్ఞాన వైరాగ్యాలతో కూడుకుని, భక్తి శ్రద్ధలకు నెలవైనవి. అందులో నివృత్తి మార్గం వివరించడం విశేషం.

ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్విక వేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టనట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని. పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడి పోతారని, అది వారికే లాభా దాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహారి స్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశు పాలుని నూరు తప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్నప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయో పాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి, వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వజ్ఞుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసజ్ఞుడు. సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలోలుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహాఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్థునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వజ్ఞుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడుబలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు. □



# పరికిణి ఓణీ జత కుదిరింది..

ఫ్యాషన్ ఫ్యాషన్



పెళ్లి వేడుకంటే ఒకప్పుడు యువతులంతా లంగా ఓణీల్లో సిద్ధమైపోయే వారు. అసలు సందడంతా వాళ్లదే. అది చూసి 'ఎవండీ ఆ అమ్మాయి' అంటూ ఆరాలూ మొదలయ్యే కానీ అమ్మాయిలకే పరికిణీ ఓణీ అన్న ముద్ర ఉండేది. మరి ఇప్పుడో? వయసు భేదాలే ముఖ్యంగా వధువుల బ్రైడల్ అటైర్లో ఒక్కటైనా పరికిణీ ఓణీ ఉండాల్సిందే! పెళ్లి కూతురు చేసేటప్పుడో, మెహందీ సమయంలోనూ లేదంటే రిసెప్షన్‌లో అయినా ఇది లేనిదే వేడుక రాదని కూడా.



సమస్యల్లా ఏది ఎంచుకోవాలంటే? పరికిణీ ఓణీ అనగానే సరిపోయిందా! పట్టు పరికిణీనా ఫ్యాన్సీదా? ఓణీలు మాత్రం తక్కువా? ఎంబ్రాయిడరీ, సిట్రాస్ట్, పట్టు, నెట్... జాబితా రాయలే కానీ ఆప్షన్లు బోలెడు. ఎన్ని ఉన్నా తమకంట ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు నేటి వధువులు. వాళ్ల మనసు పడుతోంది దేనికి మీదో తెలుసా? ప్రతి కొన్నేళ్లకే ఫ్యాషన్ చక్రం వెనక్కి తిరుగుతుంది అంటుంటారు ఫ్యాషనిస్టులుఅంటే... గత డిజైన్లే మళ్లీ తెరమీదకి వస్తాయన్నమాట. ఒకప్పుడు అంచున పట్టు సరిగా ఉంటే బ్లౌజు, రంగు వేరైనా అంచుతో కూడిన ఓణీ... మహాలక్ష్మల్లా ఉండేవాడా కాదనగలమా? అదే అందాలను కోరుకుంటున్నారు నేటి వధువులు.





చెలి చిట్కా

ఎక్కువ రకాల కూరగాయలు తరిగేటప్పుడు చాపింగ్ బోర్డ్ మీద విడివిడిగా పాదాలను నీళ్ళ లోనే ఉంచి ప్యూమిక్ స్టోన్‌తో పాదాల మీద మడమల మీద పగుళ్లను మూడు- నాలుగు నిమిషాలపాటు రుద్దండి. దీని వలన పాదాలపై పేరుకొన్న మట్టి వచ్చేస్తుంది. □

# కూరల కోసం అరలు..



ఎక్కువ రకాల కూరగాయలు తరిగేటప్పుడు చాపింగ్ బోర్డ్ మీద విడివిడిగా బోర్డ్ విత్ కంటెయినర్స్ దీనికి నాలుగు అరలుం టాయి. క్యారెట్, క్యాప్సికం, ఉల్లి, టొమాటో, ఇలా ఏవైనా కావచ్చు. ఒక్కో దాన్నీ తరగగానే ఒక్కో అరలో వేసేస్తే.. కలిసిపోకుండా విడిగా ఉంటాయి. అన్నీ కట్ చేశాక.. తాలింపులో ఒకదాని తర్వాత ఒకటి చొప్పున తెలిగ్గా వేసేయొచ్చు. బాగుంది కదూ! □

# పుదీనా ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది మొదలు జపాన్, చైనా, యూరోప్‌లో పురాతన కాలం నుండి సాగుచేయబడుతూ ప్రపంచ వ్యాప్తంగా అందరికి చౌకగా అందుబాటులో ఉండే పురాతన మొక్కల్లో ఒకటి అని చెప్పవచ్చు. పుదీనా అనే పదం లాటిన్ పదం మెంత లేదా మెంటా నుండి వచ్చింది. మిన్థా లామిమేసి అనేది దీన శాస్త్రీయ నామం సంస్కృతంలో దీన్ని పూతిహ అంటారు. పూతి అంటే వాసన చేసేది అని అర్థం. దీన్ని స్పియర్‌మింట్, పిప్పర్‌మెంట్, బ్రేన్‌మింట్ గార్డెన్ మింట్, లేడీస్‌మింట్, మార్ష్‌మింట్, పూతీహ, పొదినాక పూదినో అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. దీన్ని అన్ని రకాల వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించే సువాసన గల పురాతన మూలిక అని చెప్పవచ్చును. ఇది ఏడాది పొడవునా తడినేలలో వేగంగా పెరిగే సుగంధ మూలిక. దీంట్లో 13-24 రకాల జాతులున్నాయి. దీని ఆకులు విలక్షణంగా పచ్చగా, మందంగా, మృదువుగా ఉంటాయి. ఇది ఒక రకమైన ఆకుకూర. ప్రత్యేకమైన ఔషధ గుణాలు కల్గి పిప్పర్‌మెంట్ వాసన వచ్చే దీన్ని నేరుగా నమిలి తినొచ్చు. ఇది తీపి, ఘాటైన రూచితో చక్కని సువాసనతో ఆహారంగా, హోమ్‌రెమిడీగా, ఆంటి సెప్టికీగా పనిచేసే ఆదర్శవంతమైన మొక్క. ఇది అనేక విటమిన్స్, మినరల్స్,ఆంటి ఆక్సిడెంట్స్, పాలీ ఫెనాల్స్, ఫైటో న్యూట్రియొంట్స్‌తో కూడిన స్టోర్ హౌస్ అని చెప్పవచ్చు. దీన్ని హోమియో ఆయుర్వేదంలో, యునాని వంటి సంప్రదాయ వైద్య చికిత్సలో, కాస్మోటిక్స్ లో కూడా వాడే మొక్క. ఎండిన లేదా తాజా ఆకుల్ని చాలా వాటిలో ఫ్లేవర్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. ఇది శరీరంలోని వేడిని తగ్గించి చలువ చేసే సహజ శీతల కరణి. **పోషకాలు:** 100 గ్రాముల. పుదీనా ఆకుల్లోని పోషక విలువలు : కేలరీలు - 70, తేమ : 85-6 గ్రా. పిండి పదార్థాలు: 6-8గ్రా. ప్రోటీన్స్-3.8 గ్రా. పీచు: 0.26గ్రా, సోడియం: 31 మి.గ్రా, కాల్షియం : 200 మి.గ్రా. పోటిషియం : 569 మి.గ్రా. ఐరన్: 11.9 మి.గ్రా, ఫాస్ఫరస్-60 మి.గ్రా, జింక్ 1.09 మి.గ్రా, మెగ్నీషియం-63 మి.గ్రా, మిటమిన్ ఎ: 203 యుజి. మిటమిన్ సి-27 మి.గ్రా. ఫోలేట్-105 యు.జి., కెరోటిన్ : 1620 మి.గ్రా. 5 వేల 480 గ్రాముల విటమిన్ల బీటా కెరోటిన్ రూపంలో ఉంటాయి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** పుదీనాలో వెలకట్టలేని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. పుదీనాని ఔషధాల ఖజానా అన చెప్పవచ్చు. ఇది జీర్ణ క్రియని మెరుగు పరుస్తుంది. ఇది ఆకలిని, నోటిలోని లాలా జలగ్రంథుల్ని జీర్ణకోశ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రేరేపిస్తుంది. జీర్ణక్రియ ప్రక్రియ వల్ల మెటబాలిజమ్. పెరిగి జీర్ణక్రియని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల పొట్ట ఆరోగ్యం, గట్‌హెల్త్‌కి, ప్రోటీన్ల జీర్ణక్రియకి, వికారం, ఎసిడిటీ, వాంతులు, అజీర్ణం, కడుపులో మంట నొప్పి, త్రేన్పులు, గ్యాస్ట్రయిటిస్, ఐబిఎస్‌కి మంచిది. కేలరీలు, ప్రోటీన్, క్రొవ్వు తక్కువగా ఉండి పోషకాహార నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల ముక్కు, గొంతు, శ్వాసనాళాలు, ఊపిరితిత్తులు ఆరోగ్యానికి చాలా మంచిది. జలుబు, ముక్కు కారడం, ముక్కులు మూసుకొని పోవడం, సైనాసైటీస్ గొంతునొప్పి, ముక్కు, గోంతులో ఇరిటేషన్ ఛాతీ బరువు నొప్పి ఎలర్జీలు, హై ఫీవర్, న్యూమోనియా, క్షయ, బ్రాంకైటిస్, ఆస్థా వ్యాధులకి రిలాక్సెంట్‌గా, ఆంటి ఇన్‌ఫ్లమేటరీగా పని చేస్తుంది. వాతావరణ కాలుష్యాల వల్ల, పొగ, మంచు, దుమ్ము, ధూళి, వల్ల పొగ త్రాగేవారికి వచ్చే ఊపిరితిత్తుల వ్యాధుల్లో ఊపిరితిత్తుల్ని శుభ్రపరుస్తుంది.

నొప్పుల్ని తగ్గించడం: ఆంటిస్పాస్‌మెడిక్ లక్షణాల వల్ల మైగ్రేన్ తలనొప్పి, ఒత్తిడి, కండరాల, నరాల నొప్పుల్ని, కీళ్ళనొప్పుల్ని పంటినొప్పిని తగ్గిస్తుంది. దీనిలోని ఆంటి సెప్టిక్ గుణాల వల్ల తాజాశ్వాసను కల్గిస్తుంది. చిగుళ్ళు దంత వ్యాధుల్ని, వాపుల్ని తగ్గించి, దంతాలు గార పట్టకుండా పసుపుపచ్చగా మారకుండా తెల్లగా ఉంచుతుంది. చిగుళ్ళ, దంతాల్ని శుభ్రం చేసి నోటి దుర్వాసన లేకుండా నోటిలోని బాక్టీరియాని తగ్గించి నోటిపూత, పుండ్లని నయం చేస్తుంది. □

# అలా వదిలేయకండి..

ఈతరం అమ్మానాన్నలిద్దరిదీ ఉరుకుల పరుగుల జీవితమే. ఇంటికి వచ్చాకైనా అది ఆగుతుందా అంటే... లేదు. దాంతో తొందరగా అన్నం తినిపించాలని అమ్మ, కదా మీటింగ్ పూర్తిచేయొచ్చని నాన్న, పిల్లలకు ఫోన్ ఇస్తుంటారు. మీదీ ఆ పరిస్థితేనా? అయితే, జాగ్రత్త పడాలంటున్నారు. మనం కాస్త సమయమే అనుకుంటాం కానీ, అది చాలానే... అంటున్నాయి. తాజా ఎయిమ్స్ రాయపూర్ పరిశోధనలు, మన దేశంలో ఐదేళ్ల వయసు లోపు పిల్లలు రోజుకి 2.22గం. స్క్రీన్ చూడటంలోనే గడిపేస్తున్నారట. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సూచించిన దానికంటే రెండురెట్లు ఎక్కువ. వీళ్లేకాదు, రెండేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు కూడా రోజుకి సరాసరి 1.23గం. తెరకి కళ్లప్పగించేస్తున్నారట. ఈ వయసు పిల్లలకు డబ్ల్యూహెచ్ సూచించింది జీరో టైం అధిక తేర సమయం వల్ల పిల్లల్లో భాషా నైపుణ్యాలు, కాగ్నిటివ్ సామర్థం తగ్గడం కాదు, ప్రవర్తన లోపాలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రత లోపించటం వంటి అనేక సమస్యలూ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు అయితే, పిల్లలు చుట్టూ ఉన్న వాతావరణం నుంచే 1 నేర్చుకుంటారు. కాబట్టి తల్లిదండ్రులూ తర విషయంలో జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. వాళ్లకు పూర్తిగా స్క్రీన్‌ని దూరం చేయడం కష్టం. కానీ, టెక్ ఫ్రీ ఏర్పాటుచేయటం, స్క్రీన్ సమయం విషయంలో పక్కాగా ఉండటం, ఆటలకు సమయం కేటాయించడం, ముఖ్యంగా తినేటప్పుడు ఫోన్ ఇవ్వకపోవటం, ఈ ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉన్న జోన్ నిపుణులు నిపుణులు. మరి.. మీ పిల్లలకు ఎంత స్క్రీన్ సమయం ఇస్తున్నారో చెక్ చేస్తున్నారా? □



# 'తులసి'తో అందంగా !

మచ్చలేని సౌందర్యాన్ని సొంతం మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులు కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉంటే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి.



మొటిమలకు..

✦. తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది. ✦ తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్ కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుంది.

✦తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మం రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలుక్రమంగా తగ్గుముఖం పడతాయి.

✦ తులసి రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముకానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమంనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..!**

ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకో సారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్ల మచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతి వంతంగా మారుతుంది. □

# ఉల్లాసంగా, ఉత్సాహంగా..

**నేటి తరం మహిళలకు ఆరోగ్య స్పృహ ఎక్కువే. నిత్యం ఉల్లాసంగా,** ఉత్సాహంగా ఉండటానికి చేసే ప్రయత్నాలూ అనేకం. మరి అలా ఉండాలంటే డైట్ పరంగా ఏం చేయాలో తెలుసా. మనం తినే ఆహారమే మనల్ని నిర్ణయిస్తుందంటారు. అది అక్షర సత్యం. మనం ఎంత ఆహారం తీసుకుంటున్నామనే దానిమీద అంటే అందులోని కెలోరీల పరిమాణంపై మనం జీవన కాలం ఆధారపడి ఉంటుందట. తక్కువ కెలొరీలు తీసుకునే వారిలో బ్రెయిన్ ఏజింగ్ ఆలస్యమవటమే కాకుండా వయసు పెరిగేకొద్దీ వచ్చే అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటివీ తొందరగా రాకుండా ఉంటాయి. దాంతో పాటు ఆరోగ్యం మెరుగుపడి ఆయుష్షు పెరుగుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే నీళ్ల ఎక్కువగా తాగటం, పంచదారతో తయారు చేసిన పదార్థాలకు దూరంగా ఉండటం, తక్కువ కార్బోహైడ్రేట్లూ ఎక్కువ ప్రొటీన్లూ ఉండే ఆహారాన్ని తీసుకోవటంతో పాటు నిత్యం వ్యాయామం చేయటం ద్వారా కెలొరీలనూ తగ్గించుకుంటే ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండొచ్చు. □



# భారత్, పాక్ మధ్య భీకర పోరు



## సెప్టెంబరు 14న హై ఓల్టేజ్ మ్యాచ్
## ఆసియా కప్‌లో ఆధిపత్యమెవరిదో?

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025కు ఇంకా ఒక నెల కన్నా తక్కువ సమయం మాత్రమే ఉంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. నిరసనలు, బహిష్కరణ పిలుపులు, సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య, భారత్ వర్సెస్ పాకిస్తాన్ సెప్టెంబర్ 14న తమ మొదటి మ్యాచ్‌లో తలపడనున్నాయి. రెండు జట్లు సూపర్ 4కు చేరుకుంటే, ఆ మ్యాచ్ కూడా యుఎఇలోనే జరుగుతుంది. అక్కడి నుంచి ఫైనల్‌కు చేరుకుంటే, ఈ మైదానం మూడోసారి ఇరు జట్ల మధ్య జరిగే మూడో మ్యాచ్‌కు సాక్ష్యంగా నిలుస్తుంది. 8 జట్ల టోర్నమెంట్ విజేతను సెప్టెంబర్ 28న నిర్ణయిస్తారు. ఈ టోర్నమెంట్ యుఎఇలో టి20 ఫార్మాట్‌లో జరగనుంది. ప్రతి ఈవెంట్ లాగానే, భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఇందులో కూడా ఒకే గ్రూప్ (ఎ)లో ఉన్నాయి. యుఎఇ లేదా ఒమన్ ఓటమిని చవిచూడకపోతే, ఇరు జట్లు సూపర్4 రౌండ్‌లో కూడా తలపడటం దాదాపు ఖాయం. రెండు జట్లు సూపర్4లో కూడా మొదటి, రెండవ స్థానంలో నిలిచినట్లయితే, ఫైనల్‌లో కూడా తలపడతారు. ఇక ప్రస్తుత ఫామ్‌ను పరిశీలిస్తే, గత ఏడాదిలో టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీం ఇండియా పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి జట్లను ఓడించింది. మరోవైపు, పాకిస్తాన్ ప్రదర్శన ఒడిదుడుకులతో నిండి ఉంది. రెండు జట్ల మధ్య గ్రూప్ దశతో సహా అన్ని మ్యాచ్‌లు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతాయి. ఇక్కడ పాకిస్తాన్ స్వల్ప పైచేయి సాధించింది. ఈ స్టేడియంలో భారత్, పాక్ మధ్య మొత్తం 3 టి20 మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో పాక్ 2 గెలిచింది. భారత జట్టు ఒక మ్యాచ్ గెలిచింది. మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఆసియా కప్‌లో, భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఈ మైదానంలో రెండుసార్లు తలపడ్డాయి. ఒక్కొక్క మ్యాచ్ గెలిచాయి. పాక్ గెలిచిన ఒక అదనపు మ్యాచ్ 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇండియాను ఓడించింది. యాదృచ్ఛికంగా, ఆ ప్రపంచ కప్, ఆ తర్వాత ఆసియా కప్‌లో ఇండియా ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. అయితే సూర్యకుమార్ నాయకత్వంలో, గౌతమ్ గంభీర్ శిక్షణలో ఉన్న భారత జట్టు బలాన్ని చూస్తే, పాత రికార్డు దానిపై ఎలాంటి ప్రభావం చూపదని అనిపిస్తుంది. ఈ జట్టు గత ఏడాదిలో విభిన్న సామర్థ్యాలు, విభిన్న పరిస్థితులలో ఉన్న జట్లను ఓడించింది. ఇటువంటి పరిస్థితిలో, మరోసారి భారత జట్టు టైటిల్ కోసం పోటీదారుగా ఉంటుంది.



## మహిళల 50 ఓవర్ల
# సిరీస్ భారత్‌దే
### ఆస్ట్రేలియాపై 2 వికెట్లు తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల 50 ఓవర్ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించింది. బ్రిస్బేన్‌లో శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో మ్యాచ్‌లో యాస్టికా భాటియా, రాధా యాదవ్, తనూజా కన్వర్ అర్ధ సెంచరీలు చేయడంతో రెండు వికెట్ల తేడాతో టీమిండియా కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న అలిస్సా హీలీ 87 బంతుల్లో 91 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 265/9 పరుగులు చేసింది. మిగిలిన బ్యాటింగ్ లైనప్ అత్యుత్తమ ప్రదర్శనలు ఇవ్వలేదు భారత్ తరఫున, ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ మిన్ను మణి (3-46), పేసర్లు సైమా ఠాకూర్ (2-30) అత్యుత్తమ వికెట్లు పడగొట్టగా, రాధా, తనూజ, ప్రేమ రావత్, టిటాస్ సాధు తలా ఒక వికెట్ తీసుకున్నారు. ఇక 266 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, యాస్టికా భాటియా 71 బంతుల్లో 66 పరుగులు చేసి నిలదొక్కుకుంది. ఇది ఈ సిరీస్‌లో ఆమె వరుసగా రెండో అర్ధ సెంచరీ. కానీ షఫాలీ వర్మ, తేజల్ హసబ్నిస్, రాఘవ్వీ బిస్ట్ 37 పరుగులు సాధించడంతో, ఇండియా 39వ ఓవర్‌లో 193/7కి పడిపోయింది. కెప్టెన్ రాధా 78 బంతుల్లో 60 పరుగులు చేసి ఔటవడంతో, భారత ఓటమి ఖాయమని చాలామంది భావించారు. కానీ తనుజ, ప్రేమ 8వ వికెట్‌కు 62 బంతుల్లో 68 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. తనుజ 57 బంతుల్లో కీలకమైన 50 పరుగులు చేసి స్క్వేర్ షాట్‌లకు మద్దతును అందించగా, ప్రేమ 33 బంతుల్లో అజేయంగా 32 పరుగులు చేసి ఆటను మలుపు తిప్పింది. దీంతో ఒక బంతి మిగిలి ఉండగానే టీమిండియా 49.5 ఓవర్లలో 266/8తో గెలుపొందింది.

## ప్రపంచ క్రీడల్లో.. ఆనంద్‌కు
# తొలి రోలర్ పతకం



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో భారత దేశపు మొట్ట మొదటి రోలర్ స్పోర్ట్స్ పతకాన్ని ఆనంద్‌కుమార్ వెల్‌కుమార్ గెలుచుకున్నాడు. శుక్రవారం చైనాలోని చెంగ్డులో జరిగిన ఇన్‌లైన్ స్పీడ్ స్కేటింగ్ ట్రాక్ ఈవెంట్‌లో కాంస్యం సాధించడం ద్వారా ఆనంద్ చరిత్ర సృష్టించాడు. దీంతో ప్రపంచ క్రీడల్లో భారతదేశం తొలిసారిగా రోలర్ స్కేటింగ్ పతకాన్ని గెలుచుకున్న రికార్డు నమోదు చేసింది. పురుషుల 1000 మీటర్ల స్ప్రింట్ ఈవెంట్‌లో ఆనంద్ 1:22.482 సెకన్లసమయంతో పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ మెడల్‌తో భారతదేశం యొక్క పతకాల సంఖ్యను 3 పతకాలకు (1 రజతం, 2 కాంస్య) తీసుకువెళ్లాడు. ఒకే ఎడిషన్‌లో భారత్ సాధించిన అత్యధిక పతకాల సంఖ్య ఇది. ఆనంద్ 1:22.151 సెకన్ల సమయంతో ప్రాథమిక రౌండ్‌లో మూడవ స్థానంలో నిలిచి, తోటి భారత ఆటగాడు ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్‌తో కలిసి సెమీఫైనల్‌కు చేరాడు. ఆ తర్వాత అతను సెమీఫైనల్స్‌లో తన సమయాన్ని మెరుగుపరుచుకుని, మొదటి హీట్‌లో అద్భుతమైన 1:20.355 సెకన్లతో రెండవ స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. తదుపరి అదే హీట్‌లో 6వ స్థానంలో నిలిచిన ఆర్యన్‌పాల్ పోటీ నుండి నిష్క్రమించాడు. ఆనంద్‌కుమార్ చాలా వ్యూహాత్మకంగా ఫైనల్ రేసును చేరుకున్నాడు. అక్కడ అతను ఇద్దరు కొలంబియన్లు, ఒక స్పానిష్ స్కేటర్ తరువాత 4వ స్థానంలోనిలిచాడు. కానీ అదృష్టం అతనికిఅనుకూలంగాఉండటంతో, కొలంబియన్ స్కేటర్లలో ఒకరైన జువాన్ జాకోబో మాంటిల్లా పినిల్లా అనర్హుడిగా ప్రకటించబడ్డాడు. దీంతో ఆనంద్‌కుమార్ కాంస్య పతక విజేతగా ఎంపికయ్యాడు.

## పురుషుల హాకీ నేషనల్స్..
# చండీఘర్, ఉత్తరాఖండ్ విజయం
### హిమాచల్, కాశ్మీర్ డ్రా




**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్‌లో డివిజన్ బి మ్యాచ్‌లలో చండీగఢ్, ఉత్తరాఖండ్‌లు విజయం సాధించగా, హిమాచల్, జమ్మూ కాశ్మీర్‌లు డ్రాతో సరిపెట్టుకున్నాయి. హిమాచల్, జమ్మూ కాశ్మీర్ మధ్య శుక్రవారం జరిగిన మ్యాచ్ 5-5తో డ్రాగా ముగియగా, ఇరు జట్లు ఒక పాయింట్‌ను పంచుకున్నాయి. కాశ్మీర్ తరపున కెప్టెన్ రాజ్‌వీర్ సింగ్ (1, 19, 34) స్కోరింగ్ ఫామ్‌లో ఉండి హ్యాట్రిక్ సాధించాడు. అతని జట్టులో రోహన్‌ప్రీత్ సింగ్ (51), గమన్‌ప్రీత్ సింగ్ (56)లు కూడా గోల్స్ చేశారు. హిమాచల్ తరపున గౌరవ్ కుమార్ (43, 53) రెండు గోల్స్ సాధించగా, అనుజ్ (15), ప్రన్షు చౌదరి (18), సుఖ్‌మన్‌ప్రీత్ సింగ్ (27) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు. రెండవ మ్యాచ్‌లో చండీగఢ్ పూల్ ఎ మ్యాచ్‌లో అరుణాచల్‌పై 4-3 తేడాతో స్వల్ప విజయం సాధించింది. విజేత జట్టుకు రిషవ్ (8), ముహమ్మద్ జాయిద్ (19), ఫతే సింగ్ (31), ప్రభ్జోత్ సింగ్ (33) గోల్స్ చేశారు. కెప్టెన్ అమర్‌జీత్ సింగ్ (17, 36, 53) హ్యాట్రిక్ గోల్స్ చేయడం ద్వారా అద్భుత నైపుణ్యాలను ప్రదర్శించాడు. అయితే, నాలుగు క్వార్టర్లలో అరుణాచల్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. ఈ రోజు జరిగిన చివరి మ్యాచ్‌లో ఉత్తరాఖండ్, అస్సాంపై 8-1 తేడాతో ఆధిపత్య విజయం సాధించింది. ఉత్తరాఖండ్ తరపున మహేంద్ర సింగ్ బిష్ట్ (33, 37), రోహిత్ ఐరీ (32, 45), సూరజ్ కుమార్ (55, 60), విశాల్ కుమార్ (2), నవీన్ ప్రసాద్ (14) గోల్స్ సాధించారు. అస్సాం తరపున రోహన్ ఎక్కా (29) ఏకైక గోల్ చేశాడు.




## స్టీపుల్‌చేజ్‌లో..స్వర్ణంతో
# మెరిసిన అంకిత

**న్యూఢిల్లీ:** డబ్ల్యూఎటిసి-సిల్వర్ లెవల్ మీట్, గ్రాండ్‌స్లామ్ జెరూసలేంలో ఒలింపియన్ అంకితా ధ్యాని 2000 మీటర్ల మహిళల స్టీపుల్‌చేజ్ జాతీయ రికార్డును బద్దలు కొట్టి బంగారు పతకాన్ని గెలుచుకుంది. శుక్రవారం జరిగిన ఈవెంట్‌లో అంకిత 6:13.92 సెకన్ల సమయంతో టైటిల్‌ను గెలుచుకుని, పరుల్ రికార్డును 0.46 సెకన్ల తేడాతో అధిగమించింది. దీంతో ఆమెను ఈ విభాగంలో ఆల్‌టైమ్ ఆసియా టాప్ లిస్ట్‌లో రెండవ స్థానానికి చేర్చింది. ఈసారి ఆమెను 2025లో టాప్ 10 అత్యుత్తమ ర్యాంకుకు తీసుకువెళుతుంది. ఈ విజయం మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేస్ ఈవెంట్‌లో రోడ్ టు టోక్యో రేసుకు భారీ ర్యాంకింగ్ పాయింట్లను పొందడంలో ఆమెకు సహాయపడుతుంది. దాదాపు 1,200 పాయింట్ల లాభంతో, అంకిత రోడ్ టు టోక్యో ర్యాంకింగ్స్‌లో 35వ స్థానానికి ఎగబాకుతుందని అంచనా. ఈ టోర్నమెంట్ ఈ నెలాఖరులో ముగియనుంది. కాగా అంకిత ఈ సంవత్సరం అసాధారణ ఫామ్‌లో ఉంది. ఈ సంవత్సరం తన 3000 మీటర్ల స్టీపుల్‌చేస్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన నుండి దాదాపు ఒక నిమిషం తక్కువ చేసి 2025 ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలలో చారిత్రాత్మక రజత పతకాన్ని సాధించింది.

## అక్టోబరునాటికి ఇండో-యుఎస్
# వాణిజ్య ఒప్పందం
### 25న అమెరికా బృందం భారత్‌కు రాక: వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వల్



**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందం చివరి దశకు వచ్చింది. ఇరు దేశాల మధ్య ఒప్పందం సెప్టెంబర్, అక్టోబర్ నాటికి పూర్తవుతుందని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వల్ తెలిపారు. ఇందుకోసం అమెరికా ముమ్మరంగా చర్చలు చేస్తున్నట్లు చెప్పారు. తదుపరి చర్చల కోసం అమెరికా బృందం ఆగస్టు 25న భారత్‌కు వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదు సార్లు వాణిజ్య ఒప్పంద చర్చలు జరిగాయి. తాజాగా ఆరో విడత చర్చల కోసం ఆగస్టు చివరి వారంలో అమెరికా బృందం భారత్‌కు రానుంది. భారత్‌తో వాణిజ్య చర్చలపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ కీలక వ్యాఖ్యలు చేసిన తరుణంలో భారత్ ఈ మేరకు స్పందించింది. అంతకుముందు అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో భారత్ కాస్త మొండిగా వ్యవహరిస్తోందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ వ్యాఖ్యానించారు. సుంకాలు విధించినప్పటికీ వాణిజ్య చర్చల విషయంలో భారత్ కాస్త కూడా వెనక్కి తగ్గడం లేదని అన్నారు. దీనివల్ల చర్చలు నెమ్మదిగా సాగుతున్నట్లు వెల్లడించారు. స్విట్జర్లాండ్, భారత్ సహా ఇంకా కొన్ని పెద్ద వాణిజ్య ఒప్పందాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అక్టోబర్ నాటికి సుంకాలకు సంబంధించిన చర్చలను ముగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు అనుగుణంగా ట్రంప్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారత్‌పై 50శాతం సుంకాల భారాన్ని మోపారు. ముందుగా 25శాతం సుంకాలను విధించిన ఆయన, ఆ తర్వాత దానిని మరో 25 శాతం పెంచి 50 శాతానికిచేశారు. అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, పాలఉత్పత్తుల రంగం, మత్స్య కారుల ప్రయోజ నాలే తమకు ముఖ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామని భరోసా ఇచ్చారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు కొనసాగు తున్నప్పటికీ భారత్‌తో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ ఇప్పటికే స్పష్టం చేశారు. అమెరికా తాజాగా పెంచిన సుంకాలు అమల్లోకి రాకముందే ఆదేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి.




## జిఎస్టీలో ఇక రెండే శ్లాబులు!
### దీపావళినాటికి అమలుచేసే లక్ష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** నిత్యావసరాల ఉత్పత్తుల్లో కొనుగోలుచేసే వస్తువులపై జిఎస్టీ రేట్లు తగ్గిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. దీపావళి నాటికి రేట్లు తగ్గించి పండగ ఆనందం రెట్టింపు చేస్తామన్నారు. ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా జిఎస్టీపై కీలకప్రకటనచేసింది. జిఎస్టీలో ఇకపై రెండు శ్లాబులే ఉంటాయని కొన్ని ఉత్పత్తులకు మాత్రమే ప్రత్యేక రేట్లు వర్తిస్తాయని తెలిపింది. ప్రస్తుతం 5,12,18,28 శాతం శ్లాబులున్నాయి. గత ఎనిమిదేళ్లలో జిఎస్టీపరంగా తమ ప్రభుత్వం అనేకసంస్కరణలు తెచ్చిందని ప్రధానిమోడీ ఎర్రకోట బురుజుపైనుంచి ప్రసంగిస్తూ చెప్పారు. మలివిడత సంస్కరణలు తెస్తున్నామని సామాన్యులకు ఉపశమనం కలుగుతుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా మేలుజరుగుతుందన్నారు. నిత్యం వినియోగించే వస్తువులు ధరలు తగ్గడంవల్ల దేశ ఆర్థికవ్యవస్థ మరింతశక్తివంతం అవుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కూడిన బృందాన్ని జిఎస్టీ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. వీటిలో స్టాండర్డ్, మెరిట్ వంటి రెండురేట్లు మాత్రమే ఉంటాయని వివరించింది.

## 27.35 బిలియన్ డాలర్లకు
# పెరిగిన వాణిజ్యలోటు!

**వాణిజ్యం**




ఎజొ=క్ష్మీశఖ్య్మ్యు?్రమీస్నబ'**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ ఎగుమతులు రెండునెలలుగా క్షీణత నమోదుచేసిన తర్వాత జులైలో మళ్లీ పుంజుకున్నాయి. 7.29శాతం వృద్ధితో 37.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతులు 8.6శాతంపెరిగి 64.59 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫలితంగా వాణిజ్యలోటు 8 నెలల గరిష్టమైన 27.35 బిలియన్ డాలర్లుగా ఉంది. గత ఏడాది నవంబరులో 31.77 బిలియన్ డాలర్ల లోటు తర్వాత ఇదే అత్యధిక వాణిజ్యలోటు. ఏప్రిల్ జులై నెలలమధ్యలో ఎగుమతులు 149.2 బిలియన్ డాలర్లు ఉంటే దిగుమతులు 125.52 బిలియన్ డాలర్లకుపెరాగాయి. గత ఏడాదితోపోలిస్తే ఎగుమతులు 3.07శాతం, దిగుమతులు 5.36శాతం చొప్పున పెరిగాయి. వాణిజ్యలోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ వస్తుసేవల ఎగుమతులు మెరుగైన వృద్ధిని సాధించాయని వాణిజ్యకార్యదర్శి సునీల్‌వర్త్‌వాల్ అన్నారు. ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ రత్నాభరణాలు, ఔషద,రసాయనాల రంగాలు ఇందుకుదన్నుగా నిలిచాయి. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధికంటే మన ఎగుమతుల వృద్ధి అధికంగా ఉంది. జులైలో ఇంజినింగ్ 13.75శాతం వృద్ధితో 10.42 బిలియన్‌డాలర్లు ఎలక్ట్రానిక్స్ 34శాతం వృద్ధితో 3.76 బిలియన్ డాలర్లు, రత్నాభవరణాలు 29శాతంపెరిగి 2.4బిలియన్ డాలర్లు, ఔషధాలు 14శాతంపెరిగి 2.7 బిలియన్ డాలర్లు, రసాయనాలు 7.19శాతం పెరుగుదలతో 2.46 బిలియన్ డాలర్లు నమోదుచేసాయి. ఇక పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 25శాతం తగ్గి 4.34 బిలియన్ డాలర్లకుచేరాయి. ముడిచమురు పసిడి దిగుమతులు వరుసగా 7.46శాతం, 13.83శాతం పెరిగి 15.57 బిలియన్ డాలర్లు, 3.93 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. సేవలరంగంలో ఎగుమతులు జులైలో 30.60 బిలియన్ డాలర్లుకాగా ఈఏడాది గతనెలలో 31.03 బిలియన్ డాలర్లు అయ్యాయి. అలాగే సేవలరంగ దిగుమతులు కూడా 15.40 బిలియన్ డాలర్లవరకూ ఉన్నట్లు అంచనా. జులైలో అమెరికాకు 19.94శాతంపెరిగి 8.01 బిలియన్ డాలర్ల ఎగుమతులుజరిగితే దిగుమతులు 13.78శాతంపెరిగి 4.55 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. చైనాకు ఎగుమతులు 27.39శాతంపెరిగి 1.34బిలియన్ డాలర్లు, దిగుమతులు 19.97శాతం పెరిగి 5.75 బిలియన్‌డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## వారాంతంలో స్వల్పంగా తగ్గిన పసిడి!



**ముంబయి, ఆగస్టు 15:** వారాంతంలో పసిడిధరలు కొంతమేర తగ్గాయి. లక్ష రూపాయలు దాటిన బంగారం ధరలు మళ్లీ కిందకు దిగివస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం బులియన్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రోజు 100 గ్రాముల పసిడి ధర రూ.1100 తగ్గింది. ఇండియా అమెరికా దేశాల మధ్య జరుగుతున్న సుంకాల వార్ దెబ్బకి పసిడి ధరల్లో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు తొలి వారంలో 10 గ్రాముల ధర దాదాపు రూ. 7 వేలకు పైగానే పెరిగింది. వచ్చే పండుగ సీజన్ నేపథ్యంలో ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 శుక్రవారం బంగారం ధరలను పరిశీలిస్తే 24 క్యారట్ల గ్రాము బంగారం 11 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,124 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,280 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,593 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1100 తగ్గి రూ. 10,12,400 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.1000 తగ్గి రూ. 9,28,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర రూ.800 తగ్గి 100 గ్రాములు రూ.7,59,300 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,700 గా నమోదైంది. ముంబైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,930 గా నమోదైంది.

## ఎస్ అండ్ పి గ్లోబల్..
## భారత్ రేటింగ్ 'ట్రిపుల్ బి'



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ సార్వభౌమ క్రెడిట్‌రేటింగ్ ట్రిపుల్ బికి పెరిగింది. ఎస్ అండ్ పి గ్లోబల్‌రేటింగ్స్ 18 ఏళ్ల తర్వాత మన దేశ క్రెడిట్‌రేటింగ్ సవరించింది. బలమైన ఆర్థికవృద్ధి ఉందని, భవిష్యత్ అంచనాను స్థిరత్వంగా సవరించింది. ప్రపంచంలోని అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటి అని వెల్లడించింది. ఐదారేళ్లనుంచి ప్రభుత్వ వ్యయాల్లో ఉన్నత ప్రమాణాలున్నాయని వెల్లడించింది. అమెరికా ట్యారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపించవని కూడా స్పష్టంచేసింది. అమెరికాకు మన దేశ ఎగుమతులపై 50శాతంసుంకాలు విధించినా వృద్ధి మందగించబోదని వాణిజ్యంపై భారత్ తక్కువ ఆధారపడిందని, సుమారు 60శాతం ఆర్థికవృద్ధి దేశీయ వినియోగంనుంచే వస్తోందని వెల్లడించింది. రేటింగ్ సవరణపై ఆర్థిక మంత్రిత్వశాఖ సంతోషం వ్యక్తంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో మన దేశ ఆర్థికవ్యవస్థ చురుగ్గా ముందుకుసాగుతోందని ఎస్అండ్‌పి తన సోషల్‌మీడియాలోపోస్టుచేసింది.

## భారీ రుణభారంలో అమెరికా!
### 37 లక్షలకోట్ల డాలర్లకు చేరిన రుణం

**న్యూయార్క్, ఆగస్టు 15:** ప్రపంచదేశాలపై సుంకాలు విధించి అమెరికా తన ఆర్థికలోటును తగ్గించుకోవాలని చూస్తున్నప్పటికీ రుణభారంలో అగ్రగామిగా నిలిచింది. మొత్తం రుణదాతలకు అమెరికా ఇప్పటివరకూ 37 లక్షలకోట్ల డాలర్లు చెల్లించాల్సిఉంది. అమెరికా జిడిపిలో 122శాతానికి సమానం. మూడునెలలకు రుణభారం సుమారు లక్షలకోట్ల డాలర్లుపెరుగుతోంది. 2020 కొవిడ్‌సమయంలో అత్యధికంగా రుణాలు, జిడిపి నిష్పత్తిలో రుణాలు 133శాతానికి చేరింది. ప్రపంచంలోనే ఈనిష్పత్తి అధికంగా ఉన్న మొదటి పదిదేశాల్లో అమెరికా కూడాఉంది. అమెరికా ఆర్థికవ్యవస్థ పరిమాణం 30.3 లక్షలకోట్లు డాలర్లుకాగా ఆదేశ రుణభారం అంతకుమించి 37 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. పన్నువసూళ్ల కంటే వ్యయాలు అధికంగాచేస్తే లోటు వస్తుంది. ఈ లోటు భర్తీకి రుణాలపైనే ఆధారపడాలి. ప్రస్తుతం రుణపరిమితిని అమెరికా కాంగ్రెస్ నిర్దేశిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత కాంగ్రెస్ పెంచకపోతే ప్రభుత్వ రుణాలు తీసుకోవడం సాధ్యంకాదు. 37 లక్షలకోట్ల డాలర్లలో 27 లక్షలకోట్లు డాలర్లు దేశీయంగా తీసుకున్నవే. మొత్తంరుణాల్లో అమెరికా ప్రైవేటు పెట్టుబడిదారులు 42శాతం వాటాగా ఉంటే ప్రభుత్వసంస్థలు ట్రస్టుల వాటా 20శాతంగాను ఫెడ్‌రజర్వువాటా 13శాతంగాను విదేశీ పెట్టుబడి దార్ల వాటా 25శాతంగా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.